ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 27.01.2025 | సంపుటి : 11 సంచిక : 198 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## ఘనంగా గణతంత్ర వేడుకలు

- న్యూఢిల్లీలోని కర్తవ్యఫథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- వేడుకల్లో ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్య పథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబి యాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం మిగతా 2లో..

## ఇది రైతుల ప్రభుత్వం

**పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు • జెండా ఆవిష్కరించిన గవర్నర్**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు."వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక. 25 లక్షల మందికిపైగా రైతుల రుణమాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం. సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానా కాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశాం. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు మిగతా 2లో..

# అర్హులందరికీ పథకాలు

### సమస్యలను పరిష్కరిస్తూ గ్యారెంటీలు అమలు

**తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ వీడియో సందేశం**

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాల ప్రారంభం సందర్భంగా మిగతా 2లో..

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం

**ప్రజా ప్రభుత్వం ప్రతీఒక్కరికీ జవాబుదారీగా ఉంటుంది: సీఎం రేవంత్**

- భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కు మధ్య ఉంది
- రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం
- గతంలో ఏదీ కావాలన్నా ఎంతటివారైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది
- ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారు
- కోస్గి మండలం చంద్రవంచలో నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు అందించిన సీఎం రేవంత్‌రెడ్డి

**నారాయణపేట బ్యూరో(జనంసాక్షి):** తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో మరో ముందడుగు వేస్తూ ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు.కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభిస్తూ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, మిగతా 2లో..



నారాయణపేటలో నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



### రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోంది

- యూజీసీ ద్వారా వీసీల నియామకాలు సరికాదు
- బీజేపీయేతర రాష్ట్రాలపై మోదీ చిన్నచూపు
- అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్
- యూనివర్సిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

2లో



### తెలంగాణ రాజ్‌భవన్‌లో ఘనంగా 'ఎట్ హోం'

**కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

### భారత ప్రజలకు అమెరికా 'రిపబ్లిక్ డే' శుభాకాంక్షలు

2లో

## రాజ్యాంగ విలువలపై విశ్వాసమే గణతంత్రదినోత్సవం

**ఇది బలమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించే దిశగా మన ప్రయత్నాలను బలోపేతం చేస్తుంది**

**దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రాజ్యాంగాన్ని రూపొందించి.. ప్రజాస్వామ్యం, గౌరవంతో పాటు ఐక్యతగా దేశ అభివృద్ధి ప్రయాణం సాగేలా కృషి చేసిన మహనీయులందరికీ ఈ సందర్భంగా నివాళులర్పిస్తున్నా. ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుందని, బలమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించే దిశగా మన ప్రయత్నాలను బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నా' అని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. రిపబ్లిక్ డే అనేది భారత రాజ్యాంగ విలువలపై విశ్వాసం, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్యంపై అంకితభావానికి చిహ్నం. బలమైన గణతంత్రానికి పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పిస్తున్నా. ఈ 76వ గణతంత్ర దినోత్సవం నాడు అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిర్మించడంలో ప్రధాని మోదీకి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు కాగా దేశ ప్రజలు 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది. రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన 'సఫా'ను ధరించారు. ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు ప్రధాని మోదీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్ర వేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపు మిగతా 2లో..

## పరస్పర విరుద్ధ సిద్ధాంతాల మధ్య పోటీ

**మా పథకాలతో నెలకు రూ.25 వేల ప్రయోజనం: కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దిల్లీ అసెంబ్లీ ఎన్నికలను మొత్తం దేశానికి జరుగుతున్న రాజకీయ పోరుగా భావించాలని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో రెండు పరస్పర విరుద్ధ సిద్ధాంతాల మధ్య పోటీ నెలకొందని.. ఒకటేమో ప్రజాసంక్షేమంపై దృష్టి సారించగా, మరొకటి కొంతమంది సంపన్నులకు ప్రయోజనం చేకూర్చుతోందని వ్యాఖ్యానించారు. భాజపా నేతృత్వంలోని కేంద్ర సర్కారు గత ఐదేళ్లలో 400-500 మంది పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.10 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు."పన్ను





## హిందుత్వ, కార్పొరేట్ విధానాలు బీజేపీకి మూలస్తంభాలు

- ఆ శక్తులను దేశ ప్రజలు తిప్పికొట్టాలి
- సరళీకరణ విధానాలు, సామాజిక అణచివేతపై పోరు
- సీపీఐ (ఎం) ప్రతినిధులసభలో పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి):** హిందూత్వ సిద్ధాంతం, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడటమనే రెండు స్థంభాల మీద ఆధారపడి బీజేపీ మనుగడ సాగిస్తోందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, ఆ పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్ వ్యాఖ్యానించారు. విశాల ప్రజా ఉ ద్యమాల ద్వారా వాటిని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వీటితో పాటు సరళీకరణ ఆర్థిక విధానాలు, సామాజిక అణచివేత, కుల వివక్ష పోరాడాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. స్వతంత్ర బలాన్ని పెంచుకోవటంతోపాటు వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణం (సీతారాం ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణం)లో కొనసాగుతున్న సీపీఐ (ఎం) నాలుగో రాష్ట్ర మహాసభలు ఆదివారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జి. నాగయ్య, పోతినేని సుదర్శన్, టి. జ్యోతి, జాన్ వెస్లీ, అబ్బాస్ అధ్యక్షవర్గంగా నిర్వహించిన ప్రతినిధుల సభలో ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేశారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను ఆయన ఈ సందర్భంగా సోదాహరణంగా వివరించారు. గత మూడేండ్లుగా అంతర్జాతీయ సాథయిలో పలు మార్పులు సంభవించాయని తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, మిగతా 2లో..

## కరుణించిన వరుణుడు..



**వర్షం కురవడంతో తీవ్రత తగ్గిన కార్చిచ్చు**

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికాలోని లాస్ ఏంజలెస్‌లోని వేల భవనాలు, భారీ విస్తీర్ణంలో అడవులు కార్చిచ్చుకు కాలి బూడిదై పోతున్నాయి. ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు అగ్నిమాపక బృందాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న మిగతా 2లో..

## అనేక రంగాల్లో విశేష సేవలవల్లే బాలకృష్ణకు పద్మభూషణ్

**శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** సినిమా, రాజకీయ రంగాల్లో బాలకృష్ణ తనదైన ముద్ర వేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి బాలకృష్ణను కిషన్‌రెడ్డి అభినందించారు. 15 ఏళ్లుగా మిగతా 2లో..



## పన్నులు వసూలు చేసే ఏజెంట్లను సరిహద్దులకు పంపుతా

**లేకపోతే తొలగిస్తా: ట్రంప్ • బైడెన్ నిర్ణయాలను పక్కనపెట్టిన అమెరికా అధ్యక్షుడు**

**ఇజ్రాయెల్‌కు కొనసాగిన అమెరికా సాయం • 2వేల పౌండ్ల బాంబులు సరఫరా**



**న్యూయార్క్(జనంసాక్షి):**ట్రంప్ పదవి చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వ్యయాలు తగ్గించే పనిని చురుగ్గా ముందుకు తీసుకెళుతున్నారు. తాజాగా ఆ దేశంలో పన్నులు వసూళ్లు చేసే ఇంటర్నెల్ రెవెన్యూ సర్వీస్‌లో కొత్తగా చేరిన 90,000 మంది ఏజెంట్లను సరిహద్దులకు పంపనున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ విషయాన్ని లాస్ వేగాస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రస్తావించారు. "వారిలో 88,000 మందికి ఉద్యోగాలు ఇవ్వడమో.. లేదా నియమించుకొనేందుకు ప్రయత్నించడమో చేశాము.ఇప్పుడు వారిని తొలగించడమో.. లేదా సరిహద్దులకు పంపడమో చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. వారికి తుపాకులు ఇచ్చి బోర్డర్స్‌కు పంపడమే సరైన పని అనుకొంటాను" అని వ్యాఖ్యానించారు.ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను 90 రోజులపాటు స్తంభింపజేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రత, ప్రజారక్షణ విభాగాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కానీ, ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగం మాత్రం ట్రంప్ కార్యవర్గం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ ఆదేశాలు ఇచ్చే వరకు మిగతా 2లో..

## మృత్యుశకటం

- రెండు ఆటోలను ఢీకొని బోల్తాపడ్డ లారీ..
- ప్రమాదంలో నలుగురి మృతి
- వరంగల్ జిల్లాలోని మామునూరులో ఘటన
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్

**మామునూరు(జనంసాక్షి):**వరంగల్ జిల్లాలోని మామునూరులో ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇనుప స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి 2 ఆటోలను వెనుక నుంచి ఢీకొంది.అనంతరం రోడ్డుపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మిగతా 2లో..





## రాజ్యాంగాన్ని రక్షిస్తాం

**అదే కాంగ్రెస్ ధ్యేయం:మల్లిఖార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత దేశం స్వాతంత్ర్యం సాధించడానికి..తనకంటూ ఒక పరిపాలనా వ్యవస్థను ఏర్పరుచుకోవడానికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని ఆ పార్టీ అధినేత మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. ఇప్పటికి కూడా కాంగ్రెస్ రాజ్యాంగ రక్షణ, దేశ ప్రజల్లో ఐక్యత కోసం నిరంతరం పోరాడుతోందని అన్నారు. కానీ దేశం కోసం ఏమీ చేయని భాజపా నేతలు రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలను తుడిచిపెడుతోందని అన్నారు. ముఖ్యంగా మహిళల హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మిగతా 2లో..



## ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందాలి

**ఐవీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన ఉప్పల**

**హైదరాబాద్(జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందాలి అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కుభేర టవర్స్ లో గంజి రాజమౌళి గుప్తతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన రోజు అని ఆయన అన్నారు.భారత రాజ్యాంగం కేవలం పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమాహారం కాదు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలు మూలస్తంభాలుగా అన్ని విధాల ప్రజల అభివృద్ధిని కోరుకునే సమున్నత ఆశయం. ప్రాథమిక హక్కులు మన రాజ్యాంగానికి పునాది. ప్రతీఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని ఆయన అన్నారు.అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఫౌండర్ , మాజీ రాజ్యసభ ఎంపీ రాందాస్ అగర్వాల్ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు చీరలు దుస్తువులు పంపిణీ చేశారు.దేశ వ్యాప్తంగా వున్న ఆర్య వైశ్యులను ఏకం చేయడం ఐవీఎఫ్ ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు.ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్త , సహాయ కార్యదర్శి కటకం శ్రీనివాస్ గుప్త , యూత్ అధ్యక్షుడు కట్ట రవి కాచాం కృష్ణమూర్తి ఐవీఎఫ్ స్టేట్ ఛీఫ్ అడ్వైజర్ ముత్యాల సత్తయ్య , మహిళ విభగ్ అధ్యక్షురాలు చంద భాగ్య లక్ష్మి ప్రధాన కార్యదర్శి మంజుల ఐవీఎఫ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి: ఉప్పల




**హైదరాబాద్(జనంసాక్షి):** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కేఎన్ఆర్ సైక్లింగ్ ఈవెంట్స్ సౌజన్యంతో కెఎన్ఆర్ సైక్లిస్ట్ నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా వాకింగ్ , రన్నింగ్, సైక్లింగ్ లో జెండా ఊపి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగంజాయి కి యువత బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అని వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోకాంగ్రెస్ ప్రభుత్వం గంజాయిని అరికడుతుందని, యువత మంచి మార్గంలో పయనించి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో 500 మంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షిస్తాం

తీర్చిదిద్దుతాయని ప్రధాని పదేళ్లుగా చెబుతున్నా..మన దేశం ఐదో స్థానానికి మించి ముందుకు వెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. భాజపా దానిని ఐదవ స్థానానికి తగ్గించిందని పేర్కొన్నారు. భాజపా నాయకులు ప్రగల్భాలు పలకడమే తప్ప దేశానికి చేసేది ఏమీ ఉండదని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను చిన్న చూపు చూస్తూ..అత్యంత ధనవంతులకు గరిష్ట ప్రయోజనాలు, సౌకర్యాలు కల్పిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇందౌర్‌లో గాంధీ భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. దేశ స్వతంత్రతను దెబ్బ తీస్తూ..స్వాతంత్ర సమరయోధులను విమర్శిస్తూ భాజపా చేస్తున్న కుట్రలను ప్రజలకు వెల్లడిస్తామన్నారు. ప్రధాని మోదీ పాలనలో స్వయం ప్రతిపత్తిగల ఎన్నికల సంఘం, ఈడీ, సీబీఐ మొదలైన వాటిలో రాజకీయ జోక్యం ఆనవాయితీగా మారిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమాలకు అడ్డుకట్ట లేకుండా పోతోందని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి కారణంగా పార్లమెంట్ సమావేశాలు కూడా సరైన పద్ధతిలో జరగట్లేవని అన్నారు. ఎస్టీ, ఎస్సీ, ఓబీసీ, మైనారిటీలను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారని ఆరోపించారు.

## కరుణించిన వరుణుడు..

వేళ వరుణుడు కరుణించాడు. కార్చిచ్చు ప్రభావిత దక్షిణ కాలిఫోర్నియాలో ఈ సీజన్‌లో తొలి వర్షం నమోదైంది. కొత్తగా మంటలు చెలరేగకుండా ఇది దోహదం చేయనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో కాలిపోయిన కొండప్రాంతాల నుంచి వచ్చే విషపూరిత బూడిద ప్రవాహం కొత్త సమస్యలు తెచ్చిపెట్టే ప్రమాదముందనే ఆందోళన మొదలైంది.అగ్ని ప్రభావిత ప్రాంతాల్లో వృక్షాలను తొలగించడం, ధ్వంసమైన రోడ్లను బాగు చేయడం వంటి పనుల్లో లాస్ ఏంజెలెస్ కౌంటీ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో ఈ ప్రాంతంలో వర్షం కురవనుందని వాతావరణశాఖ అంచనా వేసింది. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో శనివారం రాత్రి చిన్నపాటి వర్షం మొదలుకాగా.. మరో మూడు రోజులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిణామంతో కొన్ని వారాలుగా ఉక్కిరిబిక్కిరి అవుతోన్న అనేక ప్రాంతాలు ఊపిరి పీల్చుకుంటున్నాయి.మరోవైపు కొండప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ సంభవిస్తే శిథిలాలు, బూడిద వంటివి దిగువ ప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉందని, ఇందుకోసం సంసిద్ధంగా ఉండాలని నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. ముఖ్యంగా కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాటరీలు, భవన నిర్మాణ సామగ్రి, ఫర్నీచర్లతో పాటు ఇతర వస్తువుల్లో ఉండే రసాయన పదార్థాలు, ఆస్బెస్టాస్, ప్లాస్టిక్, సీసం వంటివి పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయనే ఆందోళన మొదలైంది. దీంతో ఈ కాలుష్య కారకాల ప్రభావాన్ని తగ్గించేందుకు స్థానిక ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది.

## పరస్పర విరుద్ధ సిద్ధాంతాల మధ్య పోటీ

చెల్లింపుదారుల డబ్బును ఎలా ఖర్చు చేయాలో ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయి. భాజపా మోడల్ ప్రకారం రూ.వేల కోట్ల ప్రజా సొమ్మును ఆ పార్టీ తన సన్నిహితులకు రుణాలుగా ఇచ్చి.. ఆ తర్వాత మాఫీ చేస్తుంది. అదే ఆప్ మాత్రం.. సామాన్యులకు మేలు చేకూర్చేలా ఉచిత విద్యుత్, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలపై దృష్టిసారిస్తుంది. దిల్లీలోని ప్రతి ఇంటికి నెలకు దాదాపు రూ.25 వేల విలువైన ప్రయోజనాలు అందిస్తుంది" అని కేజ్రీవాల్ ఓ మీడియా సమావేశంలో తెలిపారు. ఒకవేళ భాజపా అధికారంలోకి వస్తే స్థానికంగా ఆప్ ప్రవేశపెట్టిన పథకాలను నిలిపివేస్తుందన్నారు.తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉచితాలుగా భాజపా పేర్కొనడాన్ని కేజ్రీవాల్ ఖండించారు.



# అర్హులందరికీ పథకాలు

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉంది. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసింది.. దేశమంతట రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే""అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేశాం. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశాం. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచాం. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున ఇస్తున్నాం. ఇవాళ ఆదివారం కాబట్టి, రైతు భరోసా డబ్బులు జమకావు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయి. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చాం. ఈ పథకం కింద రూ.12వేలు ఇస్తున్నాం.గడిచిన పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదు. గ్రామాల్లో ఎవరికైనా రెండు పడకల గది ఇల్లు వచ్చిందా? పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. గతంలో ఏదైనా కావాలంటే, ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది""ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ చెప్పారు.. ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు సభకు రాని దుస్థితి. దీన్ని ఏమనాలి? ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే.. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించాను. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరులు ప్రజా సేవ చేస్తుంటే, ఏ పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు, అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబమంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు" అని రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## సమస్యలను పరిష్కరిస్తూ, గ్యారెంటీలు అమలు

ప్రజలకు సీఎం వీడియో ద్వారా సందేశమిచ్చారు.రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వీడియో సందేశాన్ని గ్రామ సభల్లో ప్రదర్శించినట్లు అధికారులు తెలిపారు.





## రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోంది

**యూజీసీ ద్వారా వీసీల నియామకాలు సరికాదు**
**బీజేపీయేతర రాష్ట్రాలపై మోదీ చిన్నచూపు**
**అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి**
**యూనివర్సిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**హైదరాబాద్(జనంసాక్షి):**వీసీల నియామకం యూజీసీ ద్వారా చేపట్టే యత్నం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.యూజీసీ ద్వారా కేంద్రం పెత్తనం చేసే ప్రయత్నం మంచిది కాదన్నారు. వర్సిటీల స్వయం ప్రతిపత్తి హరించాలని కేంద్రం చూస్తోందని చెప్పారు. "వర్సిటీలపై రాష్ట్ర హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుంది. కేంద్రం కుట్రలను ఎలాగైనా అడ్డుకోవాల్సిందే. ఇతర సీఎంలతో కలిసి యూజీసీ నిబంధనలపై పోరాడతాం. యూజీసీ కొత్త నిబంధనలు రాజ్యాంగంపై దాడి వంటివే. రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది. ఇలాంటి విధానాలతో రాజ్యాంగం మనుగడ సాగిస్తుందా? అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోనే అధికార విభజన ఉంది. కేంద్రం తక్షణమే యూజీసీ నిబంధనలు ఉపసంహరించుకోవాలి. కేంద్రం ఒక్కొక్కటిగా రాష్ట్రాల హక్కులు గుంజుకుంటే ఎలా? తీరు ఇలాగే ఉంటే.. రాష్ట్రాలు నామమాత్రం అవుతాయి.పద్మ అవార్డుల విషయంలో తెలంగాణపై వివక్ష చూపింది. రాష్ట్రం సిఫార్సు చేసిన వారికి పురస్కారాలు ఇవ్వలేదు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లు సిఫార్సు చేశాం. ఏపీకి ఐదు అవార్డులు ఇచ్చారు.. మనకు నాలుగైనా ఇవ్వలేదు. ఈ వివక్షపై కేంద్రానికి లేఖ రాస్తా. మందకృష్ణకు పద్మశ్రీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రొఫెసర్ల వయోపరిమితి 65కు పెంచే ఆలోచన ఉంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఇది రైతుల ప్రభుత్వం

రూ.4,500 కోట్లు ఆదా అయ్యింది. 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అందిస్తున్నాం. యువత సాధికారత కోసం యంగ్ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తోంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం" అని గవర్నర్ వెల్లడించారు.



## రాజ్యాంగ విలువలపై విశ్వాసమే గణతంత్రదినోవం

రంగులతో కూడినది మోదీ ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతికి అద్దంపట్టింది.2023లో మహారాష్ట్రకు చెందిన 'ఫెటా'.. 2022లో రిపబ్లిక్‌డే వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు. 2021లో గుజరాత్‌లోని జామ్‌నగర్ సంస్కృతిని ప్రతిబింబించే 'హలారీ పగ్డీ' ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇది సాంస్కృతిక వారసత్వ ప్రాముఖ్యాన్ని మాత్రమే కాకుండా.. ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్ని కూడా తెలియజేస్తుంది. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని 'బంధేజ్' తలపాగాను ధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించింది.

## భారత ప్రజలకు అమెరికా 'రిపబ్లిక్ డే' శుభాకాంక్షలు

న్యూయార్క్(జనంసాక్షి):76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత దేశ ప్రజలకు అమెరికా శుభాకాంక్షలు తెలిపింది. ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి తమ సహకారం అందిస్తామని వెల్లడించింది.ఈమేరకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఓ ప్రకటనలో పేర్కొన్నారు.'అమెరికా తరపున భారతదేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభకాంక్షలు. భారత రాజ్యంగం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య పునాదిగా గుర్తింపు పొందడాన్ని మేము నమ్ముతాం. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యం కొత్త శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. భారత్-అమెరికా ప్రజల మధ్య శాశ్వతమైన స్నేహం, సహకారం మన ఆర్థిక సంబంధాలను ముందుకు నడుపుతుందని విశ్వసిస్తున్నాం. అంతరిక్ష పరిశోధనలతో సహా రానున్న సంవత్సరాల్లో మన ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం ఎదురుచూస్తున్నాం' అని రూబియో పేర్కొన్నారు.

## మృత్యుశకటం

వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రమాద సమయంలో ఆటోలో ఏడుగురు ప్రయాణికులున్నట్లు గుర్తించారు. మృతుల్లో బాలుడు, మహిళ సహా నలుగురు ఉన్నారు. మృతులను మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ జిల్లా లలిత నగర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.కాగా వరంగల్ లో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సీఎం సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సాయం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆ జిల్లా కలెక్టర్? ను, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.

మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్

ఇనుప స్తంభాలను తొలగించి మృతులను వెలికి తీయడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఇనుప రాడ్లతో వెళుతున్న లారీ ఆటోను ఓవర్టేక్ చేయబోయి బోల్తా కొట్టినట్టు, దీంతో అందులో ఉన్న ఇనుప రాడ్లు ఆ రోడ్డుపై వెళ్తున్న ఆటోల పైన పడినట్టు స్థానికులు చెబుతున్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శిస్తున్నారు. దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో శకటాలను రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్‌లో 9 కి.మీ మేర ఈ కవాతు కొనసాగుతోంది.గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాష్ట్రపతితో కలిసి ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్ఛా' గీతాన్ని వాయించారు. అనంతరం గగనతలం నుంచి హెలికాప్టర్‌లు పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు.ఇండోనేసియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డు ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం కవాతులో పాల్గొంది. మరో 190 మంది సభ్యుల బ్యాండ్ బృందం మార్చ్ నిర్వహించింది.లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ -90 :ఓఖ-2 శరత్‌తో పాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్‌తో సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు.ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో దీన్ని తయారు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి ఐదు వేల మంది కళాకారులు 'జయతి జయ మహాభారతం' పాటకు 11 నిమిషాల పాటు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు.మోటారు సైకిళ్లపై డేర్‌డెవిల్స్ చేసిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. బుల్లెట్ సెల్యూట్, ట్యాంక్ టాప్, డబుల్ జిమ్మీ, డెవిల్స్ డౌన్ వంటి అంశాలను ప్రదర్శించారు. 22 ఫైటర్ జెట్‌లు , 11 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, ఏడు హెలికాప్టర్‌లు వైమానిక ప్రదర్శన వీక్షకులను కట్టిపడేసింది. వీటిలో రఫేల్, సు-30, జాగ్వార్, సి-130,సి-295, సి-17, డోర్నియర్-228, ఏఎన్-31 విమానాలతో పాటు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు ఉన్నాయి.

## హిందూత్వ, కార్పొరేట్ విధానాలు బీజేపీకి మూలస్తంభాలు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాలను ప్రస్తావించారు. ఇతర దేశాలు, ప్రజలందరూ శాంతిని కోరుకుంటున్న ప్రస్తుత తరుణంలో అమెరికా మాత్రం ఇజ్రాయిల్కు మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మన భారత ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్కు మద్దతునివ్వటం శోచనీయమని అన్నారు. ఇప్పుడు అమెరికాలో అధికారాన్ని చేపట్టిన ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అనే నినాదాన్ని ఇవ్వటం ద్వారా ఆర్థికంగా, రాజకీయంగా, వాణిజ్యపరంగా ఇతర దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పలు దేశాల్లో మితవాద శక్తులు అధికారంలోకి వస్తున్న క్రమంలోనే శ్రీలంకలో అనూర కుమార దిసనాయకే అధికారంలో వచ్చారని తెలిపారు. బ్రెజిల్, కొలంబియా, ఈక్వెడార్, మెక్సికోల్లో సైతం వామపక్ష శక్తులు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. ఇదే సమయంలో అమెరికాకు సాగిలబడుతున్న మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఆ దేశానికి అనుకూలంగా ఉంటోందని విమర్శించారు. మన దేశంలో 63 సీట్లు తక్కువగా వచ్చినప్పటికీ మిత్రుల సహకారంతో మోడీ మూడోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని కరత్ ఈ సందర్భంగా వివరించారు.

## అనేక రంగాల్లో విశేష సేవలవల్లే బాలకృష్ణకు పద్మభూషణ్

బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా వేలాది మందికి వైద్య సేవలందించారని కొనియాడారు. అనేక రంగాల్లో విశేష సేవలందించిన బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పద్మభూషణ్ అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బాలకృష్ణ అన్నారు."అనేక సందేశాత్మక సినిమాలు చేశాను. క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాది మందికి వైద్యం అందించాం. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. నా సేవల్ని గుర్తించి ఈ అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నా వెనుక ఎంతో మంది బలం, బలగం, అభిమానగణం ఉన్నారు. హిందూపురం ప్రజానీకానికి ధన్యవాదాలు. ఎన్టీఆర్ తనయుడిగా పుట్టడం నా అదృష్టం. ఎన్టీఆర్ నాకు తండ్రి మాత్రమే కాదు.. నా గురువు కూడా. ఈ అవార్డు నాలో మరింత స్ఫూర్తిని నింపుతుందని భావిస్తున్నా. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కిషన్ రెడ్డికి నా విన్నపం. ఇది నా ఒక్కడి కోరిక కాదు.. తెలుగు ప్రజల కోరిక. పద్మభూషణ్‌ను ఒక బిరుదుగా కంటే బాధ్యతగానే భావిస్తున్నా. ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా పనిచేస్తున్నాం. నా అభిమానులు కూడా నా నుంచి ఏమీ ఆశించరు. నేను చేసే సినిమాలు, మంచి పనులే ఆశిస్తారన్నారు

## పన్నులు వసూలు చేసే ఏజెంట్లను సరిహద్దులకు పంపుతా..

ఆపేయాల్సిందే.మరోవైపు ట్రంప్ సరికొత్త ఎక్స్‌టర్నల్ రెవెన్యూ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్నారు. విదేశాల నుంచి పనులు ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయాలను అదే వసూలు చేస్తుంది. తాజాగా అమెరికాలో కొత్త ప్రభుత్వం కెనడా, మెక్సికోలపై భారీగా టారీఫ్‌ను విధించనుంది. వీటిని కూడా ఆ కార్యాలయమే చూసుకోనుంది.మరోవైపు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అదే సమయంలో డీఈఐ శిక్షణను తక్షణమే ముగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

**బైడెన్ నిర్ణయాలను పక్కనపెట్టిన ట్రంప్**

గాజాలో విధ్వంస తీవ్రతను తగ్గించేందుకు గత బైడెన్ సర్కారు తీసుకొన్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పక్కనపెట్టారు.ఇజ్రాయెల్‌కు 2,000 పౌండ్ల బరువున్న బాంబులను అమెరికా సరఫరా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం వర్గాలు ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దాదాపు 1,800 ఎంకే-84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరా చేయనున్నారు. వీటిని బంకర్ బస్టర్లు అని కూడా అంటారు. ట్రంప్ నిర్ణయాన్ని ఇప్పటికే పెంటగాన్ ప్రతినిధులు టెల్‌అవీవ్‌కు వెల్లడించారు. గతంలో ఈ బాంబులను జనావాసాలపై వాడుతున్నారని ఆందోళనలు వ్యక్తం కావడంతో బైడెన్ వీటిని నిలిపేశారు. దీంతో అవి గోదాముల్లోనే ఉండిపోయాయి. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇజ్రాయెలే స్వయంగా దేశంలో ఈ బాంబులను తయారు చేసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కొన్ని రక్షణ సంస్థలకు కాంట్రాక్టులు కూడా ఇచ్చింది. వాస్తవానికి గతంలో అమెరికానే దాదాపు 10,000 ఎంకే-84లను ఇజ్రాయెల్‌కు సరఫరా చేసింది.అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి మైక్ హెర్జోగ్ ఇటీవల స్పందిస్తూ.. బైడెన్ నిర్ణయాన్ని ట్రంప్ రద్దు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాజాగా ఎంకే-84 సరఫరాను పునరుద్ధరిస్తూ అమెరికా నిర్ణయం తీసుకొంది.

# గద్వాల- మాచర్ల రైల్వేలైను పూర్తయ్యేదెన్నడు?

- సర్వేల పేరుతోనే సరి పెడుతున్న పాలకులు
- రైల్వే లైన్ సాధించడంలో సీనియర్ ఎంపీల వైఫల్యం
- బీజేపీ వల్లనే సాకారమవుతుందన్న నమ్మకం
- ప్రస్తుత బడ్జెట్ పై అందరి ఆశలు



Macherla Gadwal Raichur Railway line

**వనపర్తి, జనవరి26 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో పలు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు రైలు ప్రయాణం సౌకర్యానికి నోచుకోవడం లేదు. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల నుంచి దేవరకద్ర, వనపర్తి, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, దేవరకొండ, నాగర్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని మాచర్ల వరకు రైల్వే లైను వేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. సుమారు 60 ఏళ్ళ నుంచి ఇదిగో వచ్చే అదిగో వచ్చే అంటూ ఈ ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహించిన పార్లమెంటు సభ్యులు ప్రకటిస్తున్నారే తప్పా ఆ పనులు సాధించడంలో ఘోర వైఫల్యం చెందారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే రైల్వే బడ్జెట్ సందర్భాల్లో మాత్రమే గద్వాల- మాచర్ల లైను గురించిన చర్చలు వినిపించడం పరిపాటిగా మారింది. సర్వేల కోసం నిధులు కేటాయించినట్లు చెపుతున్నప్పటికీ వాటిని ఖర్చు చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. పాలకులు, రాజకీయ పార్టీల నాయకులు దశాబ్దాల తరబడి సర్వే పేరిట ఈ ప్రాంత ప్రజల చెవుల్లో పూలు పెడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి.

**సీనియర్ ఎంపీలున్నా ఫలితం సున్న**

నాగర్ కర్నూల్ ఎంపీలుగా గెలుపొందిన వారంతా సీనియర్లే కాకుండా కేంద్రంలో చక్రం తిప్పిన వారే. దివంగతులైన మల్లు అనంతరాములు, సూదిని జైపాల్ రెడ్డి, నంది ఎల్లయ్య, మందా జగన్నాథ్ తో పాటు ప్రస్తుత ఎంపీ డాక్టర్ మల్లు రవి, మాజీ ఎంపీ ఏపీ. జితేందర్ రెడ్డి ప్రభృతులు మంచి పలుకుబడి ఉన్నవారే. కాని గద్వాల- మాచర్ల రైల్వే లైను సాధించడంలో మాత్రం విఫలం అయ్యారన్న అపప్రదను మూట గట్టుకున్నారు. మూడు సార్లు ఎంపీగా గెలిచిన మల్లు రవి రైల్వే లైను కోసం ఇప్పటికైనా దృష్టి సారించాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రాంతానికి చెందిన ప్రజలు కోరుతున్నారు.

**బీజేపీపై ఆశలు పెట్టుకున్న ప్రజలు**

గద్వాల మాచర్ల రైల్వే లైను సుమారు 40 ఏళ్ళుగా ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది. నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో బీజేపీకి పట్టు మితంగా ఉండడం, ప్రజలు ఆ పార్టీని ఆదరించనందున ఇప్పటివరకు లోక్ సభలో ప్రాతినిధ్యం లేదు. అయితే 2024 లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీజేపీ ఓట్లు గణనీయంగా పెరిగి రెండో స్థానంలో నిలిచింది. ఈ ప్రాంతంలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ కంటే పైచేయి సాధించడంతో కమలనాథులు ఉత్సాహంతో ఉన్నారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగే అవకాశాలు మెండుగా ఉన్నాయన్న ధీమాతో ఆ పార్టీ శ్రేణులు ఉన్నారు. అందుకే ఫిబ్రవరిలో కేంద్రం ప్రవేశపెట్టనున్న రైల్వే బడ్జెట్ లో గద్వాల- మాచర్ల రైల్వే లైనుకు భారీగా నిధులు కేటాయించేలా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్ కుమార్ జి.కిషన్ రెడ్డిలపై ఒత్తిడి పెంచినట్లు తెలుస్తోంది కాగా రైల్వే బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించేలా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్ కుమార్ జి.కిషన్ రెడ్డి,ఎంపీ డీకే అరుణల పై ఒత్తిడి పెంచినట్లు తెలుస్తోంది. కాగా రాయచూరు నుంచి గద్వాల మీదుగా మాచర్ల వరకు రైల్వే లైను నిర్మాణానికి 2002 లో అప్పటి కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి బండారు దత్తాత్రేయ నిధులను కేటాయించి పనులను ప్రారంభించారు. అందులో భాగంగా రాయచూరు నుంచి గద్వాల వరకు రైల్వే పనులు పూర్తి చేశారని, కాని మాచర్ల వరకు చేపట్టాల్సిన రైల్వే లైనును అటకెక్కించారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే గద్వాలకు చెందిన డీకే అరుణ ఎంపీగా ఉండడం కూడా గద్వాల మాచర్ల రైల్వే లైనుకు బడ్జెట్ లో భారీగానే నిధులు కేటాయిస్తారన్న నమ్మకం ఈప్రాంత ప్రజల్లో నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా రైల్వేలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుండడం కూడా నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధి ఓటర్లలో ఆశలు పెరిగాయి. అందుకే గద్వాల- మాచర్ల రైల్వే లైనుకు ఇప్పుడే నిధులు రావాలని లేకుంటే మూలకు పడడం ఖాయమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ మృతి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 26 (జనం సాక్షి) :** సీనియర్ జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ ఆదివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లా వార్త రిపోర్టర్ గా పనిచేస్తున్న ఆర్ సత్యనారాయణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. బీఆర్ఎస్ తరఫున పట్టభద్రుల ఎమ్మెల్సీగా సత్యనారాయణ గెలుపొందారు. ఐదు సంవత్సరాల పదవి కాలం ఉండగానే రాష్ట్ర సాధన కోసం తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. సీనియర్ జర్నలిస్ట్ గా రాజకీయ నాయకుడిగా ఉమ్మడి మెదక్ జిల్లాలో యువ జర్నలిస్టులకు ఆదర్శప్రాయంగా నిలిచిన సత్యనారాయణ మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సత్యనారాయణ కుటుంబానికి టియుడబ్ల్యూజే ఐజేయూ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**సత్యనారాయణ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు : టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్అలీ**

మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతి జర్నలిస్టులోకానికి తీరనిలోటని టి యు డబ్ల్యూ జె ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. ఆదివారం తెలంగాణ ఉద్యమకారులు ,సీనియర్ జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ అర్ సత్యనారాయణ మృతి చెందడంతో సంగారెడ్డి లోని ఆయన నివాసంలో మృతదేహానికి శ్రద్ధాంజలి నటించారు. టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ అహ్మద్, సత్యనారాయణ తో తమకు ఉన్న అనుబంధాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకుని కన్నీటిపర్యంతమయ్యారు. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, కార్యదర్శి విష్ణు ప్రసాద్, రాష్ట్ర నాయకులు కల్వల మల్లికార్జున్ రెడ్డి, జర్నలిస్టులు మురళీధర్ శర్మ ,పానుగంటి కృష్ణ ,ప్రభాకర్ , నాగరాజు, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



# ప్రోటోకాల్ రగడ

- బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు మధ్య మాటల యుద్ధం




**బోథ్ జనవరి 26(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా అమలు చేయనున్న నాలుగు కీలక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అధికారులు బోథ్ మండలం కుచలాపూర్ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉండగా స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆలస్యంగా వచ్చారు. అప్పటికే అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిందగా అధికారులను కోరారు. అధికారులు ఎమ్మెల్యే వచ్చేవరకు వేచి చూసే ధోరణిని ప్రదర్శించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు అధికారుల తీరుపై మండిపడడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన కొద్దిసేపటికే ఎమ్మెల్యే రావడంతో ఆయన అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఇరు పార్టీ నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో గ్రామస్థులకు ఎం జరుగుతుందో తెలియక ఆందోళనలకు గురయ్యారు. అక్కడే ఉన్న బోథ్ సీఐ, ఎస్ ఐ లు ఇరు పార్టీల నేతలను ఒప్పించి వాగ్వాదం ముగిసేలా చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ నాయకులు కలిసి లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వాజిద్ అలీ, తహశీల్దార్ సుభాష్ చందర్ ఎంపీడీవో రమేష్ తో పాటు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు హర్షించేలా పోలీసులు విధులు నిర్వహించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజలు హర్షించేలా పోలీసులు విధులు నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పి కిరణ్ ఖరే జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ, రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో దేశం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని, ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం అని ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించిందని, ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమనం సాధించామన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి పౌరునికి చేరేలా చేయడం అందరి సమిష్టి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను సమకూర్చడానికి మనవంతు పాత్ర పోషించాలని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అంకిత భావం తో భాధ్యతగా ఉంటూ జిల్లా ప్రజలు హర్షించేల పోలీస్ విధులు నిర్వర్తించాలని, ప్రతి ఒక్కరు తమ పనినీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# సింగరేణి భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(ప్రత్యేక ప్రతినిధి /జనం సాక్షి)

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హైదరాబాద్ రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతి పిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ పుష్పాంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం

- సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.
- ఇందిరమ్మ రాజ్యం సొంత ఇంటి కల నెరవేరబోతోంది
- లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ



**గణపురం జనవరి 26( జనం సాక్షి):** ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షంగా సంక్షేమానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. ఆదివారం గణపురం మండలం బుర్రకాయలగూడెం గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని ఆయన తెలిపారు. ప్రజల ఆశీర్వదించి ఎన్నకున్న ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన సంవత్సరకాలం లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12 వేలు పెట్టుబడి సాయం నేటి నుండి ఇస్తున్నామని అన్నారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్ల నిర్మాణానికి దశలు వారిగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు బుర్రకాయల గూడెంలిలోఇందిరమ్మ ఇండ్లు114 మందికి, రైతుభరోసా 470 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 48 మందికి, 32 మందికి రేషన్ కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు ప్రతులు అందచేశారు. ఈ సమావేశాల్లో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు కుమారస్వామి, తహసిల్దారు శ్, సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు , భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ , వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే..

- డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో, జనవరి26 (జనంసాక్షి) :** దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలం వాస్తాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం ప్రారంభించారు. గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందనప్పటికి, పేదలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్ పి టి సి సోనియా సంతోష్ రాథోడ్ ,బాపయ్య ,రఫీ ,ఎల్చల్ గంగారెడ్డి , తదితరులు ఉన్నారు.

# వరంగల్‌లో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద..





**వరంగల్ ప్రతినిధి, జనవరి 26(జనంసాక్షి) :** 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కళ్లలో ఆనందాన్ని చూడడానికి నేను వచ్చా

- డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి




**జనగామ ప్రతినిధి, జనవరి 26(జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను చూసి ఓర్వలేక పంచాయతీ చేయడానికి ఎమ్మెల్యే వచ్చారనీ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిఅన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై చూపిస్తున్న ఆదరణను, ప్రజలకు ఇస్తున్న పథకాలను చూసి ఓర్వలేక, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడ ఒక్క సీటు కూడా రాదు అని భయంతో గొడవలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే ప్రతి గ్రామంలో కాంగ్రెస్ సైనికులు ప్రజలు నాయకులు ఈ దొంగ ఓట్లు ఎమ్మెల్యేను ఏ గ్రామానికి రాకుండా అడ్డుగా ఉండి ఇతని రౌడీయిజాన్ని తిప్పికొట్టాలనీ, జనగామ గడ్డపై పుట్టిన నేను పుట్టిన నా నేలపై ఉన్న ప్రేమతో, నా ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ కోసం, ప్రజల బాగు కోసం, ప్రజాసేవ చేయడానికి మాత్రమే వచ్చాను, స్థానిక ఎమ్మెల్యే లాగా దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి రాలేదనీ, ఈరోజు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ గారు ప్రజా పాలన కార్యక్రమానికి వస్తే వారితో ఈ గ్రామంలోని సమస్యలను వివరించి ఈ గ్రామ బాగు కోసం కనీసం 100 కోట్లయినా అడుగుదామని వచ్చానే తప్ప సభను ఇబ్బంది పెట్టడానికి కాదు, టిఆర్ఎస్ నాయకులు కావాలనే సభ ప్రారంభానికి ముందే వచ్చి స్థానిక కాంగ్రెస్ నాయకులతో, ప్రజలతో గొడవలు పెట్టుకుని సభను సజావుగా జరగకుండా చేయడానికి వచ్చారనీ, ఇప్పటికైనా ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సేవ ఎవరు చేస్తారు ఏ పార్టీ చేస్తుందో ఇప్పటికే చూశారు అందుకే కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబెట్టిన ప్రతి వార్డు మెంబర్, ప్రతి సర్పంచ్, ప్రతి ఎంపీటీసీ, ప్రతి జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడానికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలనీ అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
27 జనవరి 2025
తెలంగాణ

## దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం

# పెట్టుబడులకు భారీ ఆశలు!



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) యొక్క 2025 వార్షిక సమావేశం జనవరి 20–24 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతుంది. ఈ సంవత్సరం సమావేశంలో ఏమి ఆశించవచ్చో ఇక్కడ చూడండి.యూకే -భారత ఆర్థిక సంబంధాలకు ఇది ఎందుకు కీలకం అంటే ఈ సదస్సులో పాల్గొన్న దిగ్గజాలు భారత్లో పెట్టుబడులు పెట్టడానికి, ఇక్కడి వాతావరణ విధానం, ఆర్థిక పరిస్థితులు, శాంతి భద్రతలు ప్రధానంగా సదస్సులో ప్రజెంట్ చేశారు.

దావోస్ ఈ వారం వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2025 కోసం గ్లోబల్ లీడర్‌లను స్వాగతిస్తోంది, దీనితో మేధో యుగం కోసం సహకారం పేరుతో సమావేశం ఏర్పాటు చేయబడింది. చర్చలు భౌగోళిక-ఆర్థిక అనిశ్చితి, వృద్ధిని పునః ప్రారంభించడం, గ్రహాన్ని రక్షించడంవంటి ఇతర అంశాలకు సంబంధించినవి. 13కిపైగా దేశాల నుంచి దాదాపు 3,000 మంది నాయకులు హాజరుకానున్నారు. అన్ని కీలక ప్రాంతాల నుండి 60 మంది రాష్ట్రాధినేతలు, ప్రభుత్వాధినేతలతో సహా దాదాపు 350 మంది ప్రభుత్వ నాయకులు కూడా పర్వత రిసార్ట్‌లో ఉంటారు. ఆశలు, భయాల మధ్య అగాధం గత సంవత్సరం స్పష్టమైన రుజు వులో ఉంటే, దావోస్ 2025 సందర్భం తక్కువ వివాదాస్పదమైనది కాదు. భౌగోళిక–ఆర్థిక అనిశ్చితి, వాణిజ్య ఉద్రిక్తతలు, సాంస్కృతిక ధ్రువణత, వాతావరణ ఆందోళనలు గర్జిస్తున్నాయి కానీ వేగవంతమైన ఆవిష్కరణల వాగ్దానం కూడా ఉంది – క్వాంటం కంప్యూటింగ్ బయోటెక్ – ఉత్పాదకత మరియు జీవన ప్రమాణాలను పెంచడానికి," (డబ్ల్యూఈఎఫ్) పత్రికా ప్రకటన గుర్తించారు.

**దావోస్‌లో పెట్టుబడుల వెల్లువ :**

పది ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు రూ.1,32,500 కోట్ల పెట్టుబడులు, 46,000 ఉద్యోగాలు మరికొన్ని ఒప్పందాలు చేసుకునే అవకాశం. లక్షన్నర కోట్లు దాటనున్న పెట్టుబడులు, 50 వేలు దాటనున్న ఉద్యోగ అవకాశాలు.

**1. సన్ పెట్రో కెమికల్స్:**
భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు, 7,000 ఉద్యోగాలు

**2.అమెజాన్ వెబ్ సర్వీసెస్:**
ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలోభారీ పెట్టుబడులు. రూ. 60,000 కోట్లు.

**3. కంట్రోల్ ఎస్ (CtrlS) :**
తెలంగాణలో అత్యాధునిక AI డేటాసెంటర్ క్లస్టర్. 400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్. రూ. 10,000 కోట్లు, 3,600 మందికి ఉపాధి.

**4. జేఎస్ డబ్ల్యూ సంస్థ:**
రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ – రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు.

**5. స్కైరూట్ ఏరో స్పేస్:**
తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు. రూ.500 కోట్ల పెట్టుబడులు

**6. మేఘా ఇంజనీరింగ్ (MEIL)** మూడు కీలక ఒప్పందాలు. రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్. రూ.15000 కోట్ల పెట్టుబడులు, 5250 మందికి ఉపాధి.

**7. హెచ్సీఎల్. టెక్ సెంటర్:**
హైటెక్ సిటీలో3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్సీఎల్ కొత్త క్యాంపస్. 5000 మందికి ఉపాధి.

**8. విప్రో :** హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ. గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్. 5,000 మందికి ఉద్యోగాలు.

**9. ఇన్ఫోసిస్:** హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్. రూ. 750 కోట్ల పెట్టుబడులు, 17,000 ఉద్యోగాలు.

**10. యూనిలివర్ కంపెనీ:** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు. దాదాపు వెయ్యి ఉద్యోగాలు.

ముఖ్యమంత్రి దావోస్ పర్యటన సందర్భంగా పది కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. అయితే రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని కూడా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. 2014 నుండి 2024 వరకు అనేక పరిశ్రమలు తెలంగాణలో ఏర్పాటు అవుతున్నట్టు ప్రకటనలు చేసినారు తప్ప వాస్తవంగా ఒక్క పరిశ్రమ కూడా స్థాపించినట్లు దాఖలాలు లేవు, అమెరికా సింగపూర్ తదితర దేశాలు తిరిగి పెట్టుబడులు పెడుతున్నట్లు గొప్పలు చెప్పారే కానీ ఏ ఒక్క పరిశ్రమ ఒక ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవు. లక్షలాది ఎకరాలు రైతుల వద్ద నుండి దోచుకున్న భూములు ఏమైనట్లు అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అమాయక దోచుకున్న భూములు తిరిగి రైతులకు ఇవ్వాలని రైతులు వేడుకుంటున్నారు. మైనప్పటికీ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు చెప్పవచ్చు.

**స్విట్జర్లాండ్లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఆధ్వర్యంలో జనవరి 20వ తారీకు, 2025 ప్రపంచ పెట్టుబడుల/ ఆర్థిక సదస్సు- 2025 ప్రారంభమైంది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు, దిగ్గజ పారిశ్రామిక వేత్తలు పాల్గొనే ఈ సదస్సుపై భారత ప్రభుత్వం భారీ ఆశలే పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గతానికి భిన్నంగా ఈసారి ఐదుగురు కేంద్ర మంత్రులో కూడిన పెద్ద బృందాన్నే దావోస్కు పంపింది. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శించేలా ఈ సద స్సులో భారత్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇక, ఈ సదస్సుకు ముగ్గురు ముఖ్య మంత్రులు, పలు రాష్ట్రాలకు చెందిన మంత్రులు, అదేవిదంగా వంద మందికి పైగా సీఈవోలు హాజరు అయినారు. "ప్రధాని మోదీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాలు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, భారత్ ప్రత్యేకంగా రూపొందించిన సరికొత్త డిజిటల్ ఇండియా కార్యక్రమాలను ఈ వేదిక ద్వారా ప్రపంచ దేశాలకు వివరించనున్నాం" అని కేం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్తో పాటు సీఆర్ పాటిల్, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి, కింజరాపు రామ్మోహన్నా యుడు హాజరైనారు. అదేవిధంగా ఏపీ, తెలంగాణ, మహా రాష్ట్ర సీఎంలు చంద్రబాబు, రేవంత్రెడ్డి, దేవేంద్ర ఫడణవీస్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలు రాష్ట్రాల మంత్రులు పాల్గొన్న ఈ సదస్సులో పెట్టుబడులకు భారత్ గమ్య స్థానమనే అంశాన్ని కేంద్రం సదస్సులో ప్రధా నంగా ప్రస్తావించనుంది. 130 దేశాల నుంచి 3 వేల మంది నాయకులు, 1600 మంది వ్యాపార దిగ్గజాలు, 120మంది టెక్ దిగ్గజాలు సదస్సుకు హాజరైనారు.**



డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం
సెల్ నెంబర్ : 9849577610

---

### బాల్యం నుంచి దేశ గొప్పతనాన్ని బోధిస్తేనే...

# దేశభక్తి పెంపొందుతుంది

"పిల్లలు ఉద్యానవనంలో మొగ్గల్లాంటి వారు. వారు దేశ భవిష్యత్తు మరియు రేపటి పౌరులు. కాబట్టి వారిని జాగ్రత్తగా మరియు ప్రేమగా పెంచాలి" అని మన భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారు చెప్పారు.అంటే, నేటి బాలలే భావిభారత ముఖచిత్రాన్ని మార్చే మూల స్తంభాలు. కుల మతాల విద్వేషాలు, అవినీతి రాజకీయాలు రాజ్యమేలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశం యొక్క గొప్పతనం, భారత రాజ్యాంగ విలువలను నేటి బాలలకు వారి బాల్యం నుంచే ఒక స్ఫూర్తిగా బోధిస్తూ వారిలో దేశభక్తిని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

భారతదేశాన్ని ఎందుకు గణతంత్ర దేశమంటారు:

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలయింది. 2 సంవత్సరాల,11 నెలల, 18 రోజుల సమయం పట్టిన అతి పెద్ద లిఖితపూర్వక భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించి జనవరి 26 1950 న అమలు చేయడంతో భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. ఆ రోజునే మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. గణం అంటే ప్రజలు, తంత్రం అంటే పాలన. గణతంత్రం అంటే ప్రజాపాలన. రాజు రాచరికం లేని దేశం. ప్రజలే ప్రభువులుగా ఉండే దేశం. అదే గణతంత్ర దేశం.

యావత్తు భారతదేశం తన 76వ గణతంత్ర దినోత్సవ పండగను జరుపుకుంటున్న నేపథ్యంలో, దేశ గొప్పతనం, రాజ్యాంగ విలువలు, దేశం భక్తి అనే విశిష్ట అంశాలను ఒకసారి మననం చేసుకోవడం ప్రతి భారతీయ పౌరుడి ప్రథమ కర్తవ్యం. దేశభక్తి అనేది బాల్యం నుంచే నరనరాలలో పెంపొందించుకోవాల్సిన జాతీయ అంశం. దేశంలోని ప్రతి పౌరుడు గర్వంతో చాటి చెప్పుకొనేదే దేశభక్తి . దేశభక్తిని పెంపొందించడంలో బాల్యం నుంచే దేశం యొక్క గొప్పతనాన్ని,రాజ్యాంగ విలువలను బోధించడం మన జాతి మనుగడకు చాలా అవసరం. చిన్నారుల్లో దేశభక్తిని పెంపొందించడంలో విద్య విశిష్టమైన పాత్రను పోషిస్తుంది. అన్ని విద్యాసంస్థలు దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం, రాజ్యాంగం, దేశం ఎదుర్కొన్న సవాళ్లు మరియు దేశం సాధించిన విజయాలకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలుగా చేసి విద్యార్థుల్లో స్ఫూర్తి కలిగే విధంగా బోధించాలి. దేశానికి సంబంధించిన అనేక అంశాలు పాఠ్యాంశాలుగా ఉన్నప్పటికీ, వాటిని కేవలం మార్కులను సంపాదించడం కోసమే బోధించడం జరుగుతుంది.ఈ పద్ధతి తప్పనిసరిగా మారాలి. దేశంలోని ప్రతి పౌరుడికి దేశం యొక్క గొప్పతనం, రాజ్యాంగం తెలియాలనేది ప్రాథమిక అశం కావాలి.

వివిధ బోధన పద్ధతుల ద్వారా పిల్లల్లో దేశభక్తిని పెంపొందించవచ్చు. అవి ఏమిటంటే.. 1. కదా కథనం: దేశ ఎదుగుదలకు, అభివృద్ధికి దోహదపడిన జాతీయ నాయకుల, వీరుల, స్వాతంత్ర సమరయోధుల, మరియు అన్ని రంగాలలోని ప్రముఖ వ్యక్తుల యొక్క వీర గాథలను, జీవిత చరిత్రలను పిల్లలకు స్ఫూర్తిదాయకంగా బోధించాలి. 2. ఇంట్రాక్టివ్ లెర్నింగ్: దేశం యొక్క భౌగోళిక పరిస్థితులు, చరిత్ర, సంస్కృతి, వారసత్వం మరియు భారత రాజ్యాంగానికి సంబంధించిన క్విజ్లు, ఆటలు మరియు పజిల్స్ వంటి ఇంట్రాక్టివ్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధించాలి. 3.ప్రాజెక్ట్ ఆధారితాభ్యాసం: అంతరిక్ష ప్రయోగాలు, శాస్త్రీయ ఆవిష్కరణలు, దేశ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన ప్రాజెక్టులను చేయమని పిల్లను ప్రోత్సహించవలెను. 4.జాతీయ చిహ్నాలు మరియు ఆచారాలు గురించి బోధించడం: జాతీయ జెండా, గీతం, దేశ ఆచారాలు మరియు చిహ్నాల వెనుక ఉన్న చరిత్ర, ప్రాముఖ్యతల గురించి మాట్లాడేలాగా విద్యార్థులను తయారుచేయడం మరియు వారు స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవాలలో తప్పనిసరిగా పాల్గొని మాట్లాడే విధంగా ప్రోత్సహించాలి.

3.ఉపాధ్యాయ శిక్షణ: దేశ గొప్పతనాన్ని సమర్థవంతంగా స్ఫూర్తిదాయకంగా బోధించడానికి ఉపాధ్యాయులకు తగినంత శిక్షణ లేకపోవచ్చు. అందుచేత, ప్రభుత్వాలు ఈ సవాళ్లను గుర్తుంచి తగిన చర్యలను తీసుకుని బాల్యంలోనే విద్యార్థులకు దేశం యొక్క గొప్పతనం, భారత రాజ్యాంగం యొక్క విశిష్టత తెలిసేలాగా బోధనను కల్పించాలి.



**ననుబోలు రాజశేఖర్**
తాడేపల్లిగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా,
ఫోన్ నెంబర్స్:
9885739808,
8330969808

---

# అభివృద్ధి, ప్రగతి పథంలో సింగరేణి!

**అభివృద్ధి, ప్రగతి, సంక్షేమ పథంలో సింగరేణి ముందుకు సాగుతు న్నది. రాష్ట్రంలో, సింగరేణిలో నాయకత్వం మారిన వెంట నే గతంలోని కష్టాలు, అడ్డంకులు అన్నీ తీరినట్లు అయ్యాయి. ఒక అద్భుతమైన భవిష్యత్తు కనిపిస్తున్నది. గత ఏడాది కాలంగా అడుగడుగునా అది కనిపిస్తున్నది. సింగరేణి ఆధ్వర్యం లో ప్రకాశం స్టేడియం నందు 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.**



కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్‌పిసి సిబ్బంది స్కాట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఎగరవేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు గారు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్ మరియు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండాను ఎగరవేశారు.

మారుతున్న పరిస్థితుల మేరకు కంపెనీ విస్తరణను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే మంచిర్యాల జిల్లా జైపూర్ లో 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. అలాగే కంపెనీ ఖాళీ స్థలాలలో, ఓవర్ బర్డెన్ దంపులపై 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధితోపాటు కంపెనీ సుస్థిర భవిష్యత్ కోసం ముందుకు సాగుతున్నాం. ప్రపంచ వ్యాప్తంగా సంప్రదాయేతర ఇంధన వనరులకు పెరుగుతున్న మద్దతు లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ ఆవశ్యకత పెరుగుతున్న నేపథ్యంలో మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను బహుముఖంగా విస్తరించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని తెలపడానికి సంతోషిస్తున్నాం. సింగరేణి ద్వారా ఇతర దేశాల్లో క్రిటికల్ మినరల్స్ అన్వేషణ మరియు మైనింగ్ కు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో క్రిటికల్ మినరల్స్ రంగంలో మేథో విజ్ఞానాన్ని పంచుకోవడానికి, అన్వేషణ విషయంలో సహకారం కోసం దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థలతో కీలకమైన అవగాహన ఒప్పందాన్ని చేసుకుంటున్నాం.

సింగరేణి వ్యాప్తంగా మరో 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు రాష్ట్రంలోని మల్లన్న సాగర్, లోయర్ మానేర్ డ్యామ్ తదితర జలాశయాల్లో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు. రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. అదే సమయంలో మంచిర్యాల జిల్లా జైపూర్ లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్, తెలంగాణ జెన్ కో ఆధ్వర్యంలో రామగుండం–బీ పవర్ హౌజ్ ప్రాంతంలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. సింగరేణి వ్యాప్తంగా మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు కోసం కార్యాచరణ రూపొందించాం. ఇందులో భాగంగా మేడిపల్లి ఓసీ ఉపరితల గని ప్రాంతంలో 500 మెగావాట్ల ప్లాంట్, ఇల్లందు జేకే ఓసీ ప్రాంతంలో 100 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మరో ఆనందకరమైన విషయాన్ని మీతో పంచుకోదలిచాను. మనం 9 ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ఈ ఏడాది నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించబోతున్నాం. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చొరవ వల్ల ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నైనీ బొగ్గు ఉత్పత్తికి మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా మన అందరి తరపున మన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ఒడిశా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి అయ్యే బొగ్గును సమర్థంగా వినియోగించుకోవడానికి వీలుగా అక్కడే 1600 మెగావాట్ల పిట్ హెడ్ థర్మల్ ప్లాంట్ ను నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. కొద్ది రోజుల క్రితం ఒడిశాలో జరిగిన అన్ని రాష్ట్రాల మైనింగ్ మంత్రుల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝిని కలిసి ఈ ప్లాంట్ ఏర్పాటు కోసం భూమి కేటాయించాలని కూడా కోరడం జరిగింది. ఈ విజ్ఞప్తిపై ఒడిశా సీఎం అత్యంత సానుకూలంగా స్పందించారు. త్వరలోనే భూ కేటాయింపు జరుగుతుందని భావిస్తున్నాం. ఈ ప్లాంట్ ఏర్పాటు వల్ల తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి జరగడమే కాకుండా నైనీ బొగ్గును అత్యంత సమర్థవంతంగా వినియోగించుకోగలుగుతాం. తద్వారా సింగరేణి ఆర్థిక పరిపుష్టికి ఇది ఎంతో దోహదపడుతుంది.

సింగరేణి ఉద్యోగిగా, అధికారిగా మనకంటూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ గుర్తింపు వల్లే కుటుంబంలోనూ, సమాజం లోనూ మనకు గౌరవ మర్యాదలు లభిస్తున్నాయి. అందుకే మన జీవితంలో మన సంస్థకు మనం మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. సంస్థ పట్ల ప్రతీ ఒక్కరూ అంకితభావం కలిగి ఉండాలి. అలాగే ప్రతీ ఉద్యోగికి రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా సంస్థ అభివృద్ధి కోసం పనిచేయాల్సిందే. అలా చేస్తేనే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతాం. మనం నిర్దేశించుకున్న ప్రణాళికలను అమలు చేయగలుగుతాం. బాధ్యతల పట్ల 8 గంటల పని పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మరోమారు పునరుద్ఘాటిస్తున్నాను. పని చేసే వారికి ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇస్తున్నాను. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, విశిష్ఠ అతిథులుగా డైరక్టర్, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి.పి) పా జి.వేంకటేశ్వర రెడ్డి, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్,పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు మరియు కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 76 వ రిపబ్లిక్ డే సాక్షిగా సింగరేణి సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం నేతృత్వం లో బ్రైట్ ఫ్యూచర్ ను కలిగి ఉంటుంది అంటే అతిషయోక్తి కాదు!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

---

### దేశమా నీకు ఇదే వందనం

దేశమా నీకు ఇదే వందనం
గణతంత్ర మా నీకు ఘన స్వాగతం
ఈ దేశం నాది.. ఈ రాజ్యం నాది.. అని
ప్రతి పౌరుడుకి ఉండాలి
ప్రతి పౌరుడు సైనికుల పోరాడాలి!!!

మూడు రంగుల జెండా మురిసిపోవాలి
భారతీయులంతా కలసి రావాలి
గణతంత్ర దినోత్సవ సంబరాలలో
మన దేశ ఖ్యాతి దిగంతాలు దాటాలే!!!

నాటి నేతల స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలి
అభివృద్ధి బాటలో అడుగులు వేయాలి
భారతావని గుండెల్లో వెలుగులు నింపాలి
విజ్ఞాన గనిగా నింగిన అంటారు
నా భారతదేశం!!!



**రచన :**
**దేవులపల్లి రమేశ్,**
**నంగునూర్, సిద్దిపేట జిల్లా**
**చరవాణి**
**:9963701294**

### రక్తచరిత్ర

పక్కలో బల్లెం
పరుపు లోని పాము
ఏండ్లు గడిచి పోయిన
పోటు తప్పడం లేదు
కాటు తప్పడం లేదు

**రేడియమ్**
**9291527757**


---

# మన ఊరు... మన చెట్లు

నేటి మొక్కలే రేపటి వృక్షాలు. నేటి బాలలే రేపటి పౌరులు. ఈనాడు వారు ఆర్జించే విజ్ఞానమే భవిష్యత్తులో దేశానికి ఆశాజ్యోతి. ఆ జ్యోతి వెలుగులే జాతికి ప్రగతి పథాన్ని నిర్దేశిస్తాయి. ప్రతి మనిషి జీవితంలో బాల్యం అనేది ఒక వరం. స్వేచ్ఛకు, స్వచ్ఛతకు, సరళతకు పసిప్రాయం మారుపేరు. మారిన ఆధునిక నాగరికత జీవన విధానంలో పిల్లలకు ఇంటా బయట మానసిక ఒత్తిడి అధికమై ఆహ్లాదకరమైన బాల్యంలోని మాధుర్యాన్ని అనుభవించలేకపోతున్నారు. ఉదయం రాబోయే మధ్యాహ్నాన్ని సూచించినట్లు బాల్యం భవిష్యత్తుని సూచిస్తుంది. పిల్లలలో సహజంగా ఉండే సృజనాత్మక శక్తుల్ని వెలికి తీసి తమ చుట్టూ ఉన్న ప్రకృతి, పర్యావరణం పట్ల వారికి ఉన్న అవగాహనను ఆలోచనలను అక్షరీకరించేలా తెలంగాణ సాహిత్య అకాడమీ "మన ఊరు–మన చెట్లు" అనే అంశంపై కథల పోటీని నిర్వహించింది. 33 జిల్లాల నుండి సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఏకకాలంలో ఈ పోటీలో పాల్గొన్నారు. ఆణిముత్యాల్లాంటి కథల్ని ఎంపిక చేసి జిల్లాల వారీగా మన ఊరు మన చెట్లు పేర బాలల కథలను వెలువరించారు. ఇందులో ఉపాధ్యాయులు గరిపెల్లి అశోక్ లాంటి వారి కృషి మరువలేనిది. తన హయాంలో గ్రామ చరిత్రలని వెలికితీయాలనుకున్న జూలూరు గౌరీ శంకర్ బాలల కథలు వెలికి తీసి భవిష్యత్తుకు బంగారు బాటలు పరిచారు. అన్నం ఉడికిందో లేదో ఒక మెతుకు పట్టి చూస్తే తెలుస్తుంది అన్నట్లుగా సూర్యాపేట జిల్లా నుంచి వెలువడిన బాల కథల్ని గమనిస్తే, రాష్ట్రస్థాయిలో విద్యార్థులకు తమ పరిసరాల పట్ల పర్యావరణం పట్ల ఏ మేరకు అవగాహన ఉందో అర్థం చేసుకోవచ్చు. 56 పుటలు గల ఈ పుస్తకంలో 6 నుంచి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులు రాసిన 29 కథలు ఉన్నాయి. అమీనాబాద్ కు చెందిన బి.మహేష్ రాసిన "ప్రాణం" అనే కథ ఈ సంపుటికే తల్లి వేరు అనవచ్చు. తల్లినాటిన వేపచెట్టు గ్రామ కూడలిలో వచ్చి పోయే వాళ్లకు నీడనిస్తూ కాపాడేది. డబ్బు మీది ఆశతో కొడుకు రామయ్య ఆ చెట్టును కొట్టివేయగా పని మీద బయటకు వెళ్లిన తల్లి రెండు కిలోమీటర్ల నుంచి నడుచుకుంటూ వస్తూ, వేప చెట్టు నీడన సేద తీర్చుకోవచ్చు అనుకుంటూ వస్తుంటే ఆ చెట్టు కొట్టివేయబడి ఉండటం వలన వడదెబ్బకు తాళలేక చనిపోతుంది. దీనితో కొడుకు రామయ్య డబ్బు పట్ల తనకున్న ఆశ వల్లే తన తల్లి చనిపోయిందని మథనపడుతుంటాడు. ఈ సందర్భంగా భార్య అతన్ని ఓదారుస్తూ, పరిహారంగా వందల మొక్కలు నాటుదాం అంటూ అతని చేయి పట్టుకొని బయలుదేరడం ఈ కథలో కొసమెరుపు. ఈ కథ లేత మనసులపై బలమైన ముద్రను వేయడమే కాదు, చేసిన తప్పును సరిదిద్దుకోవడం అన్న నీతిని నేర్పిస్తుంది. అలాగే కోదాడకు చెందిన బేబీ రాసిన "జ్ఞానోదయం" అనే కథలో ఊళ్లో వాళ్ళందరూ చెట్లను నరికి వాటి ఉత్పత్తులనే కాక, వాటి ఉనికినే లేకుండా చేసిన నేపథ్యంలో ఊళ్లోకి వరదలు రావడం, ప్రజలకు పండు, ఫలం దొరకడం కూడా కష్టమవుతుంది. ఆ సందర్భంలో రాములమ్మతో ఇంట్లో ఒక మామిడి చెట్టు మాట్లాడుతూ మాకు ఇవ్వడం తప్ప తీసుకోవడం తెలియదు కాబట్టి నా ఫలాలను తీసుకుని వరద బాధితులైన గ్రామస్తులకు ఇవ్వమంటుంది. అందుకే "వృక్షో రక్షతి రక్షితః" అంటారు. తుంగతుర్తికి చెందిన ఎం.మాధవి రాసిన కథలో లింగయ్య ప్రాణవాయువును అందించేవి చెట్లు అని, పాపయ్య మనసును మారేలా చేస్తాడు. చెట్ల ద్వారా మనకు ఆక్సిజన్ అందుతున్న విషయాన్ని ఈ అమ్మాయి చక్కగా వివరించింది. కాసర్లపహాడ్ కు చెందిన పి.శ్యామల ఉపాధ్యాయుని సలహాతో ప్రతి పుట్టినరోజున మొక్కలు నాటడం, దానితో మిగతా పిల్లలందరూ స్ఫూర్తి పొంది చెట్లను నాటడం తద్వారా ప్రకృతిని సంరక్షించుకోవడం జరుగుతుంది. మనిషి దురాశ వల్ల, స్వార్థం వల్ల, జీవవైవిధ్యం పట్ల సరియైన అవగాహన లేకపోవడంతో తన ఉనికికే ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నాడని జె.అనోష్ రాసిన ఆవేదన అనే కథలో అడవిలో చెట్టు నీడన జరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం-అభివృద్ధి-పర్యావరణ వినాశనం అనే సమావేశంలో పశుపక్ష్యాదులు చర్చించడం పిల్లలలో పర్యావరణం పట్ల జీవవైవిద్యం పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది. పంచతంత్రంలోని కథల్లాగా ఈ కథ బాగా ఆకట్టుకుంటుంది. అలాగే మేక తెలివి, చిలుక స్నేహం, తేనెటీగలు, పరోపకారం మొదలైన కథలన్నీ పాఠకులకు ఉత్సాహాన్ని, ప్రేరణను అందిస్తాయి.




ముఖ్యంగా వర్షాలు,పంటలు, అటవీ ఉత్పత్తులు, ప్రాణవాయువును అందించడం అంత సూత్రంగా ఈ కథలన్నీ సాగుతాయి. గ్లోబల్ వార్మింగ్ పెరిగిన నేపథ్యంలో పచ్చని ప్రకృతి మన ప్రాణాలను కాపాడుతుంది అన్న భరోసా ఈ కథ సంపుటాల వల్ల కలుగుతుంది. నేటి బాలలే రేపటి బాధ్యత గల పౌరులుగా వ్యవహరించిన నాడు, ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అందుకు తమ కలాలను కదిలించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు. ఒకప్పుడు పెద్దలు పిల్లల్ని కూర్చోబెట్టుకొని రామాయణ, భారత, భాగవత కథలు చెప్పేవారు. వారిచే శతక పద్యాలను వల్లె వేయించేవారు. చారిత్రక, సాంస్కృతిక, దేశభక్తి గేయాలను నేర్పేవారు. ఈనాడు కుటుంబ వ్యవస్థలో వచ్చిన మార్పు కారణంగా పిల్లలు సెల్ ఫోను, టీవీ, కంప్యూటర్, వీడియో గేమ్స్ కు అతుక్కుపోతున్నారు. ఈ నేపథ్యంలో "మన ఊరు మన చెట్లు" అనే శీర్షికన పిల్లల ఊహ ప్రపంచాన్ని, తమ కల్పనా శక్తిని కాగితంపై పెట్టేలా బాల సాహిత్యాన్ని ప్రోత్సహించి భవిష్యత్తుకు బంగారు బాటపరిచిన తెలంగాణ సాహిత్య అకాడమీకి నా అభినందనలు.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త,విశ్లేషకులు.
సెల్ : 9949194327.
9951865223,

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరంతరం కొనసాగుతాయి

- జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్

**నల్లగొండ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి,జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ 4 పథకాల అమలులో భాగంగా ఆమె నల్గొండ జిల్లా ,నల్గొండ మండలం,గుండ్లపల్లి గ్రామంలో ఈ 4 పథకాల కింద లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు. 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు ఉత్తర్వులను అందజేయగా, 90 మందికి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా కింద 12 మందికి, అలాగే రైతు భరోసా కింద 652 మంది రైతులకు లబ్ధిని చేకూర్చే పత్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనితా రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం అత్యంత అట్టహాసంగాపై నాలుగు పథకాలను అన్ని జిల్లాలలో ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ పథకాల కింద లబ్ధి రానివారు బాధపడాల్సిన అవసరం లేదని, ఈ అన్ని పథకాలు నిరంతరం కొనసాగుతాయని, వీటికి ఎలాంటి ఆఖరి తేదీ అన్నది లేదని తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో ఇండ్లు మంజూరు చేసిన 115 మంది లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని, 6 నెలల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి గృహప్రవేశాలకు వస్తామని



అన్నారు.అలాగే నిరుపేదలు,కార్డు లేనివారికి 90 మందికి గుండ్లపల్లిలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, వారందరికీ ప్రతినెల ప్రభుత్వం రేషన్ అందిస్తుందని తెలిపారు.2023- 24 సంవత్సరంలో ఉపాధి హామీ జాబు కార్డు కలిగి ఉండి నెలకు కనీసం 20 రోజులు పని చేసిన 12 మందికి గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో విడత 6000 చొప్పున12 వేల రూపాయలను వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని ఆమె వెల్లడించారు. రైతు భరోసా లో భాగంగా 652 మంది రైతులకు సంవత్సరానికి 12000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ,రేపటి నుండే వారి వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని,ఈ మొత్తంతో రైతులు వారి వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను గుండ్లపల్లిలో పండగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలను ప్రారంభానికి రావడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం కలిగినప్పుడే పండగని అన్నారు.ఇలాంటి పండుగ వాతావరణం గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్తంగా కలిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కింద నిరుపేదలకు లబ్ధి కలిగించడం సంతోషమని తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో అత్యంత నిరుపేదలు, వెనుకబడిన వారు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 115 మందికి ఇండ్లు,90 మందికి రేషన్ కార్డులు ,652 మందికి రైతు భరోసా, 12 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆమె వెల్లడించారు .ఇవి నిరంతర ప్రక్రియ అని ,కొనసాగుతాయని, రానివారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు.అన్ని పథకాలు ఎలాంటి వ్యత్యాసం లేకుండా, పక్షపాతం లేకుండా స్యాచురేషన్ పద్ధతిలో అందిస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి విడుతన ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని,అనంతరం తక్కిన వారికి కూడా మంజూరు చేస్తామని ఆమె వెల్లడించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కోసిగి మండలం చంద్రవంచ లో ప్రారంభించిన నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమాలను ఆన్లైన్ ద్వారా ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ శేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన అంబర్‌పేట్ ఎస్టీపీ



- మార్చి 1 లోపు పూర్తి చెయ్యాలని ఎండీ, ఈడీ ఆదేశం

**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** అంబర్ పేట్ ఎస్టీపీ నిర్మాణ పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి.. మార్చి 1 లోపు పూర్తి చెయ్యాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఈడీ మాయంక్ మిట్టల్ తో కలిసి ఎస్టీపీని ఆదివారం సందర్శించారు. ఎండీ అశోక్ రెడ్డి ఎస్టీపీ నిర్మాణ స్థితిగతుల్ని పరిశీలించారు. వివరాలను అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. సివిల్ పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎలక్ట్రో మెకానికల్ పనులు జరుగుతున్నాయని వివరించారు. రెండు బేసిన్ల డ్రై రన్ కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎస్టీపీకి విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఎలక్ట్రిక్ స్తంభాలను నిర్మాణం 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అంతర్గత రహదారులు, పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎస్టీపీ ప్రాంగణంలో సుందరీకరణ, గార్డెనింగ్ పనులు వెంటనే చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్టీపి డివిజన్ 1 జీఎం, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పథకాలు అర్హులైన వారందరికీ ఇస్తాం

- జడ్పీ సీఈఓ ఎల్లయ్య

**తూప్రాన్, జనవరి 26 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు రానివారు అప్లై చేసుకుంటే అర్హత గల వారికి ఇస్తామని పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని జెడ్పి సీఈవో మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్లయ్య తెలిపారు మండలంలోని ఇమాంపూర్ గ్రామంలో ప్రభుత్వ పథకాల కు ప్రెసిడెంట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు సర్పంచ్ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వచ్చిందని ఆదర్శ క్రమంగా ఉందని అందుకు ఈ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు 154 రేషన్ కార్డులు భూమి లేని వేసవి చేస్తున్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద58 మందికి 358 మందికి రైతు భరోసా 71 మందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రొసిడింగ్ కాపీలను ఇచ్చినట్లు తెలిపారు ఇంకా ఎవరైనా ఉంటే వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఇస్తామని తెలిపారు సమస్యలు లేని గ్రామంగా తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు సమావేశంలో మొదట ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు అనంతరం



ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ విజయలక్ష్మి రామా స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ ఎంపీ ఓ సతీష్ కుమార్ ప్రభుదాస్ మధు మండల వ్యవసాయ అధికారి గంగమల్లు సహాయ వ్యవసాయ అధికారులు సంతోష్ సింధు గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేత మహేందర్ రెడ్డి పక్కా సత్యనారాయణ గౌడ్ రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు పథకాలు ఎంపికలు చురుకుగా పాల్గొన్న గ్రామ సెక్రెటరీ కల్పనను సీఈఓ ఎల్లయ్య సన్మానించారు ఆమె కృషిని గ్రామస్తులు మరువరని అన్నారు

# ఇచ్చిన హామీల అమలుకు నిరంతరం కృషి

**శ్రీరంగాపూర్, జనవరి 26 (జనంసాక్షి) :** శ్రీరంగాపురంమండలం పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలు ఆదివారంరోజు ప్రజల సమక్షంలో ఘనంగాప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మరియు జిల్లా అడిషనల్ లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లబ్ధిదారులకు వారికి సంబంధిత పత్రాలను అందజేయడం జరిగింది. ఆ గ్రామంలో 146 ఇంద్రమ్మ ఇల్లు 27 ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా 71 రేషన్ కార్డులు 516 రైతు భరోసాకి లబ్ధి చేకూరడం జరుగుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్నికల కోసం కాదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అని తెలుపుతూ ఇచ్చిన హామీని ప్రతి ఒక్కటి అమలు చేయడంకోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని చేస్తున్న ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని తెలిపారు ఏ ఒక్కరూ అదేర్య పడవద్దు అని ఇది నిరంతర ప్రక్రియని ఇది ప్రజా పాలన అని అందరికీ తెలియజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ అర్హులైన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ప్రతి హామీ నిరుపేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలుపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్. సింగిల్ విండో చైర్మన్



జగన్నాథం నాయుడు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ పెబ్బేర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాముల యాదవ్ పెబ్బేర్ మార్కెట్ యార్డ్ మాజీచైర్మన్ గౌని బుచ్చారెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ గొల్ల వాళ్ళ ఆంజనేయులు ,పాతపల్లి చంద్రశేఖర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆనంద్ నాయుడు రాజు నాయక్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు భీమన్న ఈశ్వరమ్మ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, లక్ష్మమన్న, కురుమన్న, వివిధ స్థాయిల అధికారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట, జనవరి 26 (జనంసాక్షి) :** చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి గొల్లగూడెం గ్రామంలో నాటికశాల జోగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గొల్లగూడెం ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన గొల్లగూడెం జట్టుకు ట్రోఫీని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అందజేశారు. ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసికల్లాసం , దేహదారుడ్దానికి దోహదపడతాయన్నారు. నేటి యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న తరుణంలో గ్రామాల్లో క్రీడల పై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని తెలిపారు. గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్మల జగ్గారెడ్డిని గ్రామ అధ్యక్షుడు



జోగయ్య శాల్వాతో సత్కరించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు నటికశాల జగదీష్ మాట్లాడుతూ గెలుపొందిన జట్టుకు ట్రోఫీతో పాటు జట్టుకు 30 వేలు, రన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు 15 వేలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,గ్రామ నాయకులు రాజ్ కుమార్, సంగమేశ్వర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు

- నేనావత్ బాలు నాయక్

**చింతపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ



భరోసా,పథకాలకు అర్హులైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు గోవర్ధన్,శ్రీనివాస్ యాదవ్ ,అధికారులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యస్థాపనే లక్ష్యం

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపు
- సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ
- శాసనసభ్యులు మందుల సామేలు

**తుంగతుర్తి జనవరి 26 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం నూతనకల్ మండల పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన బక్క హేమ్ల తండాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత టిఆర్ఎస్ పాలనలో పాలన గాలికి వదిలేసిందని అన్నారు. పది సంవత్సరాలు కాలంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని డబల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని చెప్పి మోసం చేసిన చరిత్ర వారికి ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు.



సంక్షేమ పథకాలు జాబితాలో తమ పేర్లు లేవని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ మేరకు గ్రామంలో రైతు భరోసా పథకం కింద 439 మందికి 17 లక్షల 44 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. కింద 56 మందికి 6,72,000 రూపాయలు కొత్త రేషన్ కార్డులు. 65 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు 111 మంది లబ్దిదారులకు 6 కోట్ల 90 లక్షల 22 వేల రూపాయల విలువగల సర్టిఫికెట్లను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి. మండల ప్రత్యేక అధికారి బాలు. తాసిల్దార్ శ్రీనివాసరావు. ఎంపీడీవో సునీత. మండల వ్యవసాయ అధికారి మురళి బాబు. ఏపీవో శశికళ. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ నాయకులు బంటు బద్రి. కృష్ణ నాయక్. తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణపేట సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డితో కలిసి కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరేడ్ మైదానంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తూ... కలెక్టర్ మాట్లాడారు. అభివృద్ధి పనుల నిర్వహణకు శాంతి భద్రతలు చాలా ముఖ్యమైనవని,శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషి చేస్తున్న



జిల్లా పోలీస్ యంత్రాంగానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్.ఎస్ అధికారి ప్రసాద్ రెడ్డి, ఆర్డిఓ రామచంద్రనాయక్, జిల్లా అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ఏకైక లక్ష్యం

**శివ్వంపేట, జనవరి 26 (జనంసాక్షి) :** అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే ఏకైక అజెండాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరీ పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకాలను ప్రవేశ పెట్టేందుకు మండలంలోని శభాష్ పల్లి గ్రామాన్ని మండల అధికారుల బృందం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో భాగంగానే ఆదివారం గ్రామంలో సొసైటీ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్, తహసిల్దార్ కమలాద్రి, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ గుప్తా, ఏవో లావణ్యలు లాంఛనంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలను ప్రారంభించారు. ఇదే సమావేశంలో వారు శభాష్ పల్లి గ్రామానికి మంజూరైన 446 ఇందిరమ్మ రైతు భరోసా ఒక్కొక్క రైతుకు సంవత్సరానికి 12, వేలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 49 మంది భూమిలేని నిరుపేద లబ్ధిదారులకు సంవత్సరానికి 12 వేలు, ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలం ఉన్న 49 మంది లబ్ధిదారులకు, అలాగే 49 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు వారు అందజేశారు. అనంతరం వెంకట్ రాంరెడ్డి, నవీన్ గుప్తా, లక్ష్మీకాంతంలు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు అయిన మంజూరు చేశారా అని ప్రజలు మననం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13 నెలల పాలల్లో ఎటువంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా కడుపు కట్టుకొని, నోరు కట్టుకొని పాలన కొనసాగిస్తూ, సంక్షేమ ఫలాలను పేద ప్రజలకు చెందే విధంగా చిత్తశుద్ధితో రేయింబవళ్లు పనిచేస్తున్నారని చెప్పారు. అర్హత ఉండి అయితే మొదటి విడతలో సంక్షేమ పథకాలు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా సంక్షేమ పథకాలను మంజూరు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం పథకాలను లబ్ధిదారులు వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, ఏవో లావణ్య, ఆర్ఐ కిషన్ ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీవో అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వీణ, నాయకులు అయ్యగారి యాదగిరి, ఆంజనేయులు, రంగపల్లి సత్యం, జోడు సత్తయ్య, పానగారి వెంకటేష్, వారాల గణేష్, ప్రభులింగం గౌడ్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, కాముని శ్రీనివాస్, ఉసిరిక పల్లి లక్ష్మీనారాయణ, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
సోమవారం 27 జనవరి 2025

## ప్రాణం ఉన్నంత వరకూ పాటతోనే ఉంటా..

- సింగర్ సంధ్య పటేల్



**జహీరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** అల్లిపూర్ బాల్‌నాగర్‌కి చెందిన సింగర్ సంధ్యా పటేల్ తను చిన్న వయసులోనే పాటతో బంధం ఏర్పడింది. బయట సమాజం పట్ల ఎన్నో పాటలను పడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించి తన గోతు విప్పి పాటలు పడుతూ సమాజానికి ఎంతో సేవ చేస్తూ ఉంది. ప్రాణం ఉన్నంత వరకు పాటతోనే ఉంట పాటతోనే మరణిస్త అని ఆమె శ్రీ చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమంలో మాట్లాడింది. తను ఒక్క ఆడపిల్ల అయిన కూడా పురుషుడిలా ఏదిగి తన వెనక ఉండి నడిపించిన తన తండ్రి ప్రభాకర్‌కి ఈ అవార్డు అకింతం అని చెప్పింది. ఈ స్థాయిలో ఉండడానికి కారణం తన తండ్రే అని తెలిపింది. శ్రీ కొమ్మూరి చరిటేబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఈ అవార్డు ను తెలుగు యూనివర్సిటీలో అందుకుంది. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డా. రామకృష్ణ గౌడ్, భక్కి కృష్ణ కళరత్న అవార్డు గ్రహీత కొమ్మూరి శ్రీనివాస్, సంతోషమ్మ చేతుల మీదగా ఈ అవార్డును అందుకుంది.


## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..



- నూతన వసతి గదుల ప్రారంభం
- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** ఆలయ అభివృద్ధి అన్ని విదాల కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మండలం లోని పాలెంలోని వెంకన్న స్వామి ఆలయ ప్రాంగణంలో హెచ్ ఇ ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపిని ఆర్థిక సాయంతో నిర్మించిన భక్తుల వసతి గదులను. ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి కల్పించేందుకు అధునిక వసతులతో నూతన గద లను నిర్మించడం హర్షనీయమన్నారు. ఆలయంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల పూర్తికి అవసరమైన నిధులు సమకూర్చి మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు పాత్ర చేపడుతానని అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రామానుజచార్యులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో సీహెచ్ రంగారావు, కాంగ్రెస్ నాయకులు గోవిందు రామకృష్ణ, చికొండ్ర రాములు, జయకృష్ణ, అంజనేయులు, నరేందర్ గౌడ్, శేఖర్, శ్రీకాంత్, వెంకట్, నగేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతోంది



- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని, ఒకేరోజు నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. రిపబ్లిక్ డే నే కాదు.. నాలుగు పథకాలు ప్రారంభించిన రోజుగా ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం తక్కెళ్లపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పత్రాలను అందించారు. ఆకాశమే హద్దుగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందరు సహకరించాలన్నారు. రేవంత్ రెడ్డి పాలన చూస్తుంటే.. ఇందిరమ్మ రాజ్యం గుర్తుకొస్తుందని తెలిపారు. మహిళలే లబ్ధిదారులుగా చేర్చి పథకాలు అమలుచేయడం గొప్ప విషయమన్నారు. దీని ద్వారా మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు. ఎవరైనా లబ్ధిదారులు మిగిలి ఉంటే.. దరఖాస్తు చేసుకోవాలని రైతు కమిషన్ కోదండరెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రతిపక్షాలకు చెంపపెట్టుగా అమలవుతున్న కాంగ్రెస్ పథకాలు



**పెనుబల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ఇందుకు గర్వంగా చెప్పుకుంటున్నామని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి అన్నారు, ఆదివారం పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామం లో ఎల్ ఎ రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నాలుగు పథకాలను అట్ట హాసంగా ప్రారంభించి, లబ్ధిదారులకు పత్రాలను అందించారు, ఈ సందర్భంగా రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చేస్తది, ఏమి ఇస్తది అన్నవాళ్ళకి చంపపెట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నేడు అమలు చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమం లో కల్లూరు,ఎ ఎం సి చైర్మన్ భాగం నీరజ, సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు,ఆర్ డి ఓ రాజేందర్ గౌడ్,స్పెషల్ ఆఫీసర్, తాశీల్దార్ గంటా ప్రతాప్ , ఎంపీడీఓ అన్నపూర్ణ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డు రోజులు పోయాయి..మంచి రోజులు వచ్చాయి..

- ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, జనవరి 26 (జనంసాక్షి) :** మనకి గడ్డు రోజులు పోయాయని, మంచి రోజులు వచ్చాయని, స్వర్ణ యుగం ప్రారంభమైందని కాంగ్రెస్ ప్రభుత్వంతోటే సాధ్యమవుతుందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే అన్నారు. ఆదినారాయణ ప్రజలను ఉద్దేశించి అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ మండలాల్లో నాలుగు పథకాలను ప్రారంభించి ఆదివారం మాట్లాడారు. నాలుగు పథకాలు అయినా ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయలేరని మీ వల్ల కాదని చెప్పిన నోళ్లే ఈరోజు మూగబోయాయన్నారు. రైతుబంధు పడదు రుణమాఫీ చేయరు అన్నవాళ్లంతా నేడు ఆ పథకాలను పొందుతూ కూడా విమర్శించడం ఎంతవరకు సబబు అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లో జరిగిన కార్యక్రమాలు పాల్గొని అక్కడికి వచ్చిన లబ్ధిదారులకు ప్రజలకు తెలియజేశారు. సంక్షేమ పథకాల అమలులో ఆచితూచి నిర్ణయం తీసుకుని వాటిని అమలు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎన్నో విమర్శలు వచ్చినా వాటన్నిటినీ దాటుకుని నేడు రాష్ట్ర మొత్తం మహిళలు ఉచిత బస్సులో ప్రయాణం చేస్తున్నారని, 200 యూనిట్ల లోపు వారందరికీ ఉచితంగా విద్యుత్తు అందజేస్తూ ప్రజల హృదయాలను గెలుచుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందజేస్తూ మరింత



ఉత్సాహంతో పాలన అందిస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకొని జాబితాలో పేరు లేని అర్హులైన వారందరినీ మరలా చేర్చటంలో భాగంగా అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని కొంత జాప్యం జరిగిన అందరికీ న్యాయం చేయటమే లక్ష్యమని ఆయన తెలిపారు. సాంకేతిక లోపం వల్ల కొంతమంది అర్హులైన లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేకపోవడంతో అధికారులను అడిగిన లబ్ధిదారులకు అండగా మేమున్నామంటూ తమ రాజకీయ పబ్బం గడుపుకోవటానికి కొంతమంది పనిగట్టుకుని గ్రామసభలలో విమర్శలు చేశారని చివరకు అందరికీ న్యాయం జరుగుతుందని తెలిసి వారే వెనక్కు తగ్గటం మా పాలనలో పెద్ద విజయం అన్నారు. తొలుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు



ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున పూల స్వాగతం పలికారు. ఆ గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు ఆయా మండలాల ఎంపీడీవోలు బయ్యారపు అశోక్, మహాలక్ష్మి, తహసిల్దార్ సంధ్యారాణి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, పరస వెంకట్, నల్లమోతు వెంకటరమణ, వనమా గాంధీ ,దారం గోవిందరెడ్డి, బొర్రా సురేష్, ఫజల్ భక్ష్, బోడ పద్మ, సారేపల్లి శేఖర్, వసీం పాషా, బడుగు కృష్ణవేణి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ విమర్శలు మానుకోవాలి

- తెలంగాణ టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్

**మొయినాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలు మానుకోవాని బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నాడో అర్థం చేసుకోవాలని తెలంగాణ టిపిసిసి అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని అజీజ్నగర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మానయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ తో పాటు చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్భరత్లు పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న వాటిని చూసి ఓర్వలేక బండి సంజయ్ విమర్శలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గబ్బర్సింగ్ ఫ్యాక్స్లు రాష్ట్రాల నుంచి దేశానికి తీసుకున్నప్పటికీ రాష్ట్రాలకు రావాల్సిన నిధులను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో ఆర్థిక లోటు చేశారని విమర్శించారు. రిజనల్ రింగ్ రోడ్కు ప్రత్యేక నిధులు ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అయితే అప్పట్లో విమర్శించింది భారతీయ జనతా పార్టీనే అని సూచించారు. బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్



పార్టీపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో తెలుసుకోవాలని సూచించారు. రైతు దీక్షలు మానుకోని రైతులు అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. దేశం కోసం నెహ్రూ, ఆస్తులను వదులుకొని ఉద్యమాలు చేపట్టిన ఆయనను విమర్శిస్తున్నారన్నారు. దేశంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇకపై బీజేపీలు ఆరోపణలు చేయడం మానుకోవాలని రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొత్త జైపాల్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మానయ్య, నాయకులు మహేంద్రరెడ్డి, సంజీవరెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి, భిక్షపతి, వెంకట్రెడ్డి, మాధవరెడ్డి, సత్యనారాయణ, భద్రప్ప, రాజేందర్రెడ్డి, రాజు, యాదయ్య, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ప్రభుత్వం అండ

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ప్రజా పాలన నాలుగు సంక్షేమ పథకాలను జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ ప్రారంభించారు. కొల్చారం తహసిల్దార్ మహ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, ఉపాధి హామీ ఏపీఓ మైపాల్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్ల ఆధ్వర్యంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ మంజూరు పత్రాలను అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి, కుమార్ గౌడ్, సంగాయిపేట ఆగం గౌడ్, మాజీ ఎంపిటిసి రూపుల, అంసన్పల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి అనిల్ కుమార్, ఏల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, పాండు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో పేరు లేదని ఆధైర్యపడొద్దు

- అర్హులు దరఖాస్తు చేసుకోండి
- ప్రభుత్వ పథకాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** సర్వే చేసి ప్రకటించిన జాబితాలో అర్హత ఉండి పేరు రానివారు ఆధైర్య పడొద్దని, తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అర్హులందరికి పథకాలు అందుతాయని,పథకాలు నిరంతర ప్రక్రియని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన కుటుంబాలకు కోయగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలను వారి చేతులు మీదుగా ప్రారంభించి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ఎంపికైన లబ్ధిదారు కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొయగూడెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్లు 395 అర్హులకు అందించామని, ఇంకా అర్హులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, వెంటనే వాళ్ళని అర్హులుగా గుర్తించి పథకాలు అందజేస్తామని తెలిపారు.జిల్లాలోనే టేకులపల్లి మండలం ప్రత్యేక మని,ఆధునిక వ్యవసాయం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారని, కొత్తదనం మొదలయ్యేది టేకులపల్లి మండలంలోనేనని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులను



ప్రశంసించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందించడం జరుగుతుందని, గత పాలకులు చెప్పింది కొండంత చేసింది గోరంతని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక గ్రామ సభల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనిఅన్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీంద్రావు, కోయగూడెం మాజీ సర్పంచ్ పూనెం ఉమా, సీఐ తాటిపాముల సురేశ్, బోడు ఎస్సై శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవానాయక్, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్ యాదవ్,బండ్ల రజినీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు గౌడ్‌పై కేసు నమోదు చేయాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి
- ప్రజాపాలన కొత్త పథకాల పంపిణీ ప్రారంభోత్సవంలో లొల్లి



**నర్సాపూర్, జనవరి 26 (జనంసాక్షి) :** మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అగౌరంగ మాట్లాడినందుకు సుమోటాగా కేసు నమోదు చేస్తారా లేదా... లేకుంటే ఫిర్యాదు చేయమంటారా అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి లక్ష్మారెడ్డి పోలీసులను ప్రశ్నించారు. ఆదివారం నర్సాపూర్ మండలం ఖాజీపేటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన కొత్త పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకతంగా అందాలన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉంటూ ప్రభుత్వ పథకాలను పేదలకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉన్న డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ జోక్యం చేసుకొని ఎమ్మెల్యే సునీత రెడ్డిని ఉద్దేశించి మీరు మంత్రిగా ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వలేదని గౌరవంగా మాట్లాడాడు. దీంతో ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆంజనేయులు గౌడ్‌ను ఉద్దేశించి ఒక మహిళ ఎమ్మెల్యే అని చూడకుండా అగౌరంగ మాట్లాడడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న పోలీసులను ఉద్దేశించి ఒక మహిళ ఎమ్మెల్యే అని చూడకుండా గౌరవంగా మాట్లాడిన ఆంజనేయులు గౌడ్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని లేదంటే స్వయంగా ఫిర్యాదు చేస్తానని పోలీసులకు తెలిపారు. దీంతో కాంగ్రెస్ నాయకులు హబీబ్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, గుర్రాల అశోక్, ఉదయ్ కుమార్, అశోక్ గౌడ్ లు, బిఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, నయీముద్దీన్, పంబాల బిక్షపతి, రంగుల ప్రసాద్, షేక్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహిపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మధులత, మండల వ్యవసాయ అధికారి దీపిక, డిప్యూటీ తహసిల్దార్ మహేష్, ఆదర్శ్ ఆర్ఐలు సిద్దిరామిరెడ్డి, పైసల్,కార్యదర్శి బషీర్,నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న తెలంగాణ

- మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్‌పేట్, జనవరి 26 (జనంసాక్షి) :** మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు ముఖ్య అతిధిగా మార్కెట్ చైర్మన్ నర్సింలు యాదవ్ ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాల అమలులో దూసుకు పోతుందని అన్నారు. ఆది వారం నాడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ప్రవేశ పెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల అమలు ప్రక్రియ ను మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో ముందు వరసలో ఉందని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు, పథకాల అమలుకు కేశవరం గ్రామం ఎంపిక కావడం నాకు గర్వకారణ మని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కక్కటిగా అన్ని అమలు చేసుకుంటూ పోతారని దాంట్లో ఎలాంటి దాపరికం లేదని అన్నారు. కేశవరం గ్రామంలో ఎంపిక అయిన లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందించారు, ఈ కార్యక్రమంలో జెడ్పి ఉప సీఈఓ మండల స్పెషల్ ఆఫీసర్ నీరజ, తహశీల్దార్ వెంకట నర సింహ రెడ్డి, ఎంపీడీఓ వత్సల్య దేవి, పంచాయతీ సెక్రెటరీ గౌతమి, వ్యవసాయ అధికారులు, హౌసింగ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు నాయకులు గొనె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ హనుమంత రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాధం, ఉద్దేమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, లక్ష్మా రెడ్డి, బస్వారెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, రవీందర్ రెడ్డి, యూసుఫ్, మల్లేష్ యాదవ్, శేఖర్, వెంకటేష్, జాఫర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త పాల్గొన్నారు.

# సునీల్ రావు నోరు అదుపులో పెట్టుకో..

## నీతి మాలిన ప్రవర్తన మారుకో.. ఖబర్దార్

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :**

నిన్నటి వరకు బిఆర్ఎస్ లో ఉండి ఇప్పుడు బిజెపిలో చేరగానే తన తప్పు ఒప్పులను కప్పిపుచ్చు కునేందుకు కరీంనగర్ మేయర్ సునీల్ రావు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ పై ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు చెబుతూ, వ్యక్తి గత దూషణలు మాట్లాడుతూ, తన పూట గడుపుకునేందుకు బిజెపిలో మెప్పు పొందేందుకు చేరినారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు అన్నారు. హెూటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ రావు మాట్లాడుతూ... సునీల్ రావు మొదట కాంగ్రెస్ లో ఉన్నప్పుడు జగపతి రావు, ఎమ్మెస్సార్ లను తమ గురువులని చెబుతూ.. వాళ్ళకే పంగ నామాలు పెట్టాడు, వాళ్ళ దయాభిక్షతో కాంగ్రెస్ లో ఉన్నత పదవులతో లబ్ధి పొంది ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీలో చేరి మాజీ ఎంపీ వినోద్ కుమార్, కెసిఆర్, కెటిఆర్ సహకారంతో కరీంనగర్ మేయర్ పదవిని సొంతం చేసుకున్నారు. కరీంనగర్ లో ఏ రాజకీయ నాయకుల దగ్గరనైనా, కార్పొరేటర్ల దగ్గర నుంచి 15% కమిషన్ ఇచ్చిన తర్వాతేనే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారన్నారు. అంతేకాక ఆయన మొదటి పౌరుడు అని సంగతే మరిచిపోయి కరీంనగర్ పట్టణ ప్రజలకు చేసింది ఏమీ లేక గంగుల కమలాకర్ పై ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు చెబుతూ.. నీతులు వల్లిస్తున్నారని వ్యకిగత దూషణలు చేయడం దారుణమాని మండిపడ్డారు. మీరు గత ఐదు సంవత్సరాల నుండి మాజీ మంత్రి , ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో తిరుగుతున్నప్పుడు ఇలాంటి విషయాలు మీకు గుర్తు రాలేదా? ఇప్పుడు ఎందుకు బయట పెడుతున్నారన్నారు. గంగుల కమలాకర్ కార్పొరేట్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి మన కరీంనగర్ పట్టణ ప్రజలలో ఒక అభిమాన ముద్ర వేసుకున్నారని, మీలాగా తిన్నింటి వాసాలు లెక్కపట్టే పనిచేయలేదని ఇప్పటికైనా మీరు గంగుల కమలాకర్ పైగాని, మా పార్టీ నాయకుల పై దూషణలు మానలని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, పార్టీ అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి, పార్టీ నాయకులు ఒల్లలా శ్రీనివాస్ గౌడ్, పెండ్యాల మహేష్ పాల్గొన్నారు.

# వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 26 (జనం సాక్షి)**

వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామంలో ఎన్ హెచ్ఎం ఎంజీఎన్ ఆర్ఇజిఎస్ ద్వారా రూ.20 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి భూమి పూజ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలలో పేదలకే ప్రాధాన్యత అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని, అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలను నిర్వహిస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీ పథకంలో పనిచేసి భూమిలేని రైతులకు సంవత్సరానికి 12,000 వేలు రైతులకు అందిస్తున్నామన్నారు, గత ప్రభుత్వం కేవలం వాళ్ల పార్టీకి చెందిన నాయకులకు మాత్రమే పథకాలను అందించేది కానీ మా ప్రభుత్వం అలా చేయకుండా పార్టీలకతీతంగా పథకానికి అర్హులై ఉంటే ఏ పార్టీ వారైనా సరే వారికి పథకాన్ని అందించడమే మా ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, తాజామాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, సాయిలు, సంగారెడ్డి, సాయిలు, అనిల్ రెడ్డి, బొమ్మల రాములు, అలిగే జన్, ఎరుకల రాములు, బ్యాగారి రాములు, మంగలి సాయిరాం, జనయ్య, మాజీ ఎంపీపీ మల్లేశం పాల్గొన్నారు.

## 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు సంగీత నృత్యోత్సవం

**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి)**


Dr. Ananda Shankar Jayant

శ్రీరాముడి ఆధ్యాత్మిక చైతన్యాన్ని మన జీవనంలోకి తీసుకురావడమే లక్ష్యంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు హైదరాబాద్‌లోని సీసీఆర్‌టీ క్యాంపస్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మక సంగీత, నృత్య మహెూత్సవం ' రామాయణ కల్పవృక్షం' నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నర్తకి డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ తెలిపారు. ఈ ఉత్సవం మూడు రోజుల పాటు జరగనుందన్నారు. ఇది మూడో ఎడిషన్ అన్నారు. శంకరానంద కళాక్షేత్రం, నాట్యారంభ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల ఉత్సవం.. భారతీయ సంప్రదాయ కళలు, కళారూపాల జ్ఞానాన్ని ప్రతిబింబించనుందని తెలిపారు. ఈ ఉత్సవాన్ని పార్లమెంట్ సభ్యుడు శ్రీ తేజస్వి సూర్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నారని పేర్కొన్నారు.

## గ్రామీణ రహదారులకు రూ. 40 కోట్ల మంజూరీ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తిజనవరి26(జనంసాక్షి)**

వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో గ్రామీణ రోడ్ల కోసం వివిధ గ్రాంట్ల కింద రూ.40 కోట్లు మంజూర య్యాయని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వెల్లడించారు.మెయింటెనెన్స్ ఆఫ్ రూరల్ రోడ్స్ (ఎంఆర్ఆర్). కింద రూ.25 కోట్లను ప్రభుత్వం జీఓఆర్టీ నెంబర్ 59 ద్వారా మంజూరీ చేసిందన్నారు.మరో జీఓ ఆర్టీ 651 ప్రకారం కన్ స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్ కొరకు రూ.15 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధుల మంజూరీకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కెసిఆర్ హయాంలోనే పల్లెలు,పట్టణాలు ప్రగతి పథం





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి):**

### ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

### మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లకు పదవి కాలం ముగియడంతో పార్టీ కార్యాలయంలో మెదక్, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లను పూల మాలలు,శాలువాలు మెమంటోతో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ గత పదేళ్లలో కెసిఆర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి గ్రామాలను మున్సిపల్ వార్డులను ఎంతో సుందరంగాతీర్చిదిద్దమన్నారు . 2014 ముందు మెదక్ మున్సిపాలిటీలో నీటి సమస్య ఉండేదనీ, 2014 ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 53 కోట్లు మంజూరు చేసుకుని పట్టణంలో ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ పదేళ్లలో కౌన్సిలర్లు చేసిన సేవలను కొనియాడారు. ప్రజల పక్షాన పోరాడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారనీ ఆరోపించారు. కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం.లావణ్య రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు జగపతి కృష్ణారెడ్డి, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లు పల్లె జితేందర్ గౌడ్, అశోక్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు భీమరి కిషోర్ విశ్వం, మామిళ్ళ ఆంజనేయులు, సుంకయ్య,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాల పంపిణీలో గందరగోళం



**రాజోలి, జనవరి 26 (జనంసాక్షి) :**

### రేషన్‌కార్డులు, ఇండ్ల లబ్ధిదార్ల ఎంపికపై మండిపాటు

### అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంపై ఆగ్రహం

ప్రజాపాలన పథకాల పంపిణీలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను కాదని అనర్హుల పేర్లను ఎంపిక చేశారని తూర్పు గార్లపాడు గ్రామస్తులు అగ్రహాం వ్యక్తం చేశారు. ఆదివారం రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు రైతువేదిక కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పథకాల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భూమి, ఇళ్ళు, కార్లు ఉన్నవాళ్ళ సభ్యుల పేర్లు వచ్చాయని, భూమిలేని నిరుపేదల పేర్లు రాలేదని గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులను వదిలేసి కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారినే పథకాలకు ఎంపిక చేశారని, ఇందిరమ్మ ఇండ్లకు ఒకే ఇంటి నుంచి ఇద్దర్ని ఎంపిక చేశారని, లేనివాళ్లను వదిలి ఉన్నోళ్లకే లబ్ధికలిగేలా జాబితాలు తయారు చేశారని నిలదీశారు. దీంతో గ్రామసభలో గందరగోళం ఏర్పడి సగానికన్నా ఎకువగా గ్రామస్తులు సభనుంచి మధ్యలోనే నిష్క్రమించారు.

**పాత దరఖాస్తులేమైనయ్..?**

నాలుగు పథకాలకు కొత్తగా దరఖాస్తులు ఇవ్వాలంటూ అధికారులు పత్రాలు విడుదల చేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తులు ఇచ్చామని, కులగణన సర్వేలో కూడా తమ వివరాలన్నీ చెప్పామని, తమకు సంబంధించిన అన్ని రకాల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని స్పష్టంచేశారు. మళ్లీ ఇప్పుడు ఎందుకు దరఖాస్తులు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని నిలదీశారు. ఓట్లప్పుడు చెప్పినదానికి, ఇప్పుడు చేస్తున్నదానికి పొంతన లేదని అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. మార్పు అంటే ఇదేనా అని దెప్పిపొడిచారు.

## పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన స్థల వివాదం

**శివ్వంపేట జనవరి 26 (జనంసాక్షి) :**



మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ఆదివారం ఇరువర్గాల మధ్య నెలకొన్న భూ వివాదం పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. గ్రామస్తులు తెలిపిన వివ రాల ప్రకారం.. గూడూరు గ్రామానికి చెందిన కటికే బంగి అనారోగ్యంతో మర ణించారు. అయితే బంగి అంతిమ సంస్కా రాలను గూడూరు దర్గా పక్కన గల ఖబ్రాస్తాన్ లో నిర్వహించేందుకు ముస్లింలు ఏర్పాట్లు చేస్తుండగా అందుకు గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఇక్కడి ఖబ్రాస్తాన్ జనవాసాల మధ్య ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గతంలోనే ముస్లిం మహిళ చనిపోగా ఇక్కడ ఖననం చేయొద్దని తెలిపితే,ఇక నుండి ఇక్కడ ఎవ్వరిని ఖననంచేయమని, గ్రామ శివారులో వేరే ప్రాంతంలో ఉన్న ఖబ్రాస్తాన్ లో నిర్వహించుకుంటామని ఒప్పందం జరిగిందన్నారు. అయితే ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ మధుకర్ రెడ్డి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలతో చర్చించి స్థల పరిశీలన చేసి, సంబందించిన పత్రాలను పరిశీలించి, భూమిని కొలతలు వేసి స్థలం వివాదాన్ని పరిష్కారం చేశారు.

## 3 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పటాన్చెరువు జనవరి 26(జనం సాక్షి)**



వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం శాశ్వత ప్రతిపాదికన ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో ఒక కోటి 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కోటి రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ కార్యాలయం, 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణ పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అమీన్పూర్ మున్సిపల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా వనపర్తిని నిలుపుతాం



### వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్

**వనపర్తి, జనవరి26 (జనంసాక్షి)**

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసు యంత్రాంగం పనిచేస్తున్నదని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయాల సముదాయంలో 76 గణతంత్ర దినోత్స వాలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఎస్పీ తెలిపారు. సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల్లో పోలీసు అధికారులు సిబ్బంది మమేకమై విధులు నిర్వహించినప్పుడే, ప్రజలకు ఎప్పుడూ గుర్తుండిపోతుందని తెలిపారు. గంజాయి ఇతర డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. వనపర్తి జిల్లాలో గ్రామాలలో మున్సిపాలిటీలలో నేను సైతం, కమ్యూనిటీ ద్వారా ప్రజల, ప్రజాప్రతినిధుల, వ్యాపారస్తుల, సహకా రంతో 720 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీస్ కార్యాలయం ఏఓ, సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య రిజర్వే ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టుగా ఎల్కేశ్వరం ఎంపిక

**మహాదేవపూర్, జనవరి 26 (జనంసాక్షి ).**




రాష్ట్ర ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దీళ్లశ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎలిగేశ్వరం గ్రామాన్ని ఎంపిక చేసినారని జిల్లా ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు అమలు చేయడం జరిగిందని మహదేవ్ పూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలో ప్రజా పాలన నాలుగు పథకాలు అమలు పరుస్తున్నట్లు ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, అగ్రికల్చర్ ఏవో సుప్రజ్యోతి, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ జెడ్పిటిసి అరుణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ వామన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆలయ ఈవో తొలగింపు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి):**

కాళేశ్వరంలోని ముక్తీశ్వర స్వామి దేవాలయ ఈవో మారుతిని బాధ్యతల నుండి తొలగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ముక్తీశ్వర స్వామి ఆలయ గర్భగుడిలో ఈ నెల 20న ప్రైవేట్ ఆల్బమ్ షూటింగ్ తీశారు. ఈ విషయంపై ఈ నెల 21న 'జనంసాక్షి' మినీలో 'భక్తులు ఫోటోలు తీయొద్దు సరే.. షూటింగ్ కు అనుమతెలా ఇచ్చారు?' అనే కథనం ప్రచురితమైంది. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో ఎట్టకేలకు స్పందించిన దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి విచారణ చేపట్టి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఈవో మారుతిపై వేటు వేశారు. ఆలయ ఇంచార్జి బాధ్యతల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా రేగొండ మండలం కొడవటంచ ఆలయ ఈవో గా విధులు నిర్వహిస్తున్న మహేష్ కు కాళేశ్వరం దేవస్థానం ఈవోగా పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.



జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
27 జనవరి 2025

# చదివింది అధికారులు.. ఇచ్చింది నాయకులు..!

- మర్రిగూడ మండలం కొట్టాలలో గందరగోళంగా పథకాల ప్రారంభం
- ప్రభుత్వానికి మద్దతు కోరిన ప్రత్యేక అధికారులు.. అవాక్కయిన స్థానికులు
- ఆందోళనకారుల ఫోటోలు తీస్తుంటే కస్సుబుస్సులాడిన కాంగ్రెస్ నాయకులు

**మర్రిగూడ, జనవరి 26 (జనంసాక్షి) :** మర్రిగూడ మండలం కొట్టాలలో ప్రారంభమైన ప్రజాపాలన పథకాల కార్యక్రమం చూస్తే ఆశ్చర్యానికి గురికావాల్సిందే..? ఇది ప్రభుత్వ అధికారిక కార్యక్రమమా లేక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా అర్థంకాక ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. అధికారుల తీరు చూస్తే అచ్చం అలానే అనిపిస్తుంది. ఆదివారం ప్రారంభమైన ప్రజాపాలన పథకాల పైలెట్ ప్రాజెక్టు మర్రిగూడ మండలంలోని కొట్టాల గ్రామంలో అధికారులు ప్రారంబించారు. ఇందిరమ్మ ఇల్లు 91, రేషన్ కార్డులు కొత్తవి 30, యాడింగ్ 51, రైతు భరోసా



937, ఆత్మీయ భరోసా 27 లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందజేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు లబ్ధిదారుల పేర్లు చదువుతుంటే కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ప్రభుత్వ కార్యక్రమం కాస్త కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా మారింది. మండల స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. లబ్ధిదారులు అందరూ ప్రభుత్వానికి సపోర్ట్ గా ఉండాలని కోరడంతో ప్రజలు ఆశ్చర్యానికి



గురయ్యారు. ప్రభుత్వ అధికారి అయి ఉండి ఓ కాంగ్రెస్ కార్యకర్తలాగా మాట్లాడుతున్నాడని ప్రజల అధికారిపై మండిపడుతున్నారు. కొంతమంది రేషన్ కార్డు రాలేదని ఆందోళన చేస్తుంటే "జనంసాక్షి" రిపోర్టర్ ఫోటోలు తీస్తుండగా మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీను ఆవేశం వెళ్లగక్కాడు. "ఇది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే అన్ని పథకాలు ఇస్తాము. మీరు ఏం చేసుకుంటారు, ఏం రాసుకుంటారు రాసుకోండి" అని ప్రభుత్వ ఉద్యోగుల ముందు బహిరంగంగా సవాల్ చేశారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పథకాలు వివరించిన కలెక్టర్



**నల్గొండ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన సందేశంలో ఆమె మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర రోడ్డు ,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజలు ,ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించడం జరిగింది. అంతేకాక పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**పెన్‌పహాడ్, జనవరి 26 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దుబ్బ తండ గ్రామంలో ప్రజా పాలన పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేశామని ఆయన అన్నారు గత ప్రభుత్వ హాయంలో మద్దతు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని రాష్ట్రాన్ని 9 లక్షల కోట్లు అప్పు చేసింది బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. అప్పుల రాష్ట్రంలో ఉన్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే చాలా కష్టంగా ఉన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా పథకం కింద ?12,000 అందించడం జరుగుతుందని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తున్నామని ఆయన అన్నారు. రైతులందరికీ రైతు భరోసా ఇండ్లు లేని నిరుపేదలందరికీ



ఇండ్లు అందిస్తున్నామని అన్నారు మండలంలోని దుబ్బ తండ గ్రామాన్ని దత్తదిగా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు లబ్ధిదారులకు బాండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, తాసిల్దార్ ధరావతు.లాలు నాయక్, ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు ఎం ఏ ఓ బానోత్ అనిల్ కుమార్, ఏపీవో రవి, పంచాయతీ కార్యదర్శి రజిని, ఈసీ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు మాజీ జెడ్పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు ,మాజీ ఎంపీపీ భూక్య పద్మ శంకర్, మాజీ సర్పంచ్ భూక్య కవిత , మాజీఉపసర్పంచ్ భూక్య భాస్కర్, నాయకులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, భూక్య సందీప్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రగతి పథం, సకల జనహితం ప్రజా ప్రభుత్వం

- ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** ప్రగతి పథం, సకల జనహితం, మన ప్రజా ప్రభుత్వం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని చెన్నంనేనిపల్లి గ్రామంలో ఆదివారం ఆర్డిఓ రమణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తహసీల్దార్ ఎండి. అన్వర్ హుస్సేన్‌లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలను ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ మండలం మొత్తానికి ఒక్క చెన్నంనేనిపల్లి గ్రామంలోనే 995 రైతులకు రైతు భరోసా, 71 మందికి కొత్త రేషన్ కార్డులు, 39 మందికి ఇందిరమ్మ ఇండ్లు రావడంతో పాటు ఒక్క గ్రామంలోనే సుమారు 1,76,18000 వేల రూపాయలు రుణమాఫీ జరగడం రికార్డ్ అని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని, విత్తనాలు, సాగు పద్ధతుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల



ప్రాధాన్యత నిరాశ్రయులకు నాణ్యమైన గృహాలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం రూపొందించబడిందని, ఇది లక్షలాది మంది పేద ప్రజలకు కొత్త ఆశలు పుట్టించిన పథకమన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, ఈఓ డాకు నాయక్, పంచాయతీ సెక్రటరీ శిల్ప, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజి జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మైనంపాటి వెంకట్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, గంధం సురేష్, బొడ్డుపల్లి సైదులు, ఖైసర్ ఖాన్, కోట్ల జగదీష్, మంగ్యా నాయక్, మధు నాయక్, బాలు నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చందంపేట ఎస్సై సతీష్




**చందంపేట, జనవరి 26 (జనంసాక్షి) :** పోలీస్ శాఖలలో వారు చేసిన సేవలను, పనితీరును గుర్తించి ఉత్తమ ఎస్సైగా 76 గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా చందంపేట మండల అధికారులు నాయకులు ప్రజల నుండి ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ సతీష్‌కు, ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

- ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం
- ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు చేరుతాయి

**పినపాక, జనవరి 26 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, భూపాలపట్నం గ్రామపంచాయతీలో ప్రజా పాలన పథకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని తెలియజేశారు. ప్రతి పేద ఇంటి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ హయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని అమలు పరుస్తామన్నారు. ఈ సందర్భంగా పథకాల మంజూరు కాపీలను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యుడి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తుందన్నారు. ప్రజలకు మేలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని, పదేళ్లు చేయడం చేతకాక ఇప్పుడు ఒరగబెడతామని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయి, అసహనంతో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా భూపాలపట్నం పంచాయతీలో నూతనంగా 40 రేషన్ కార్డులు, 64 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 41 మంది రైతులకు రైతు భరోసా మంజూరు



పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు, మండల ప్రత్యేక అధికారి ఏడీఏబీ తాతారావు, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర రావు , డీటీ సమ్మయ్య, కే బాలకృష్ణ, ఏ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, కార్యదర్శులు, తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు











**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలో ఆదివారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట పట్టణ దిగుమతి హామాలి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో టిపిసిసి సభ్యులు, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ దిగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉప్పలపల్లి భూపాల్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోడి సత్తి, బత్తిని సైదులు, లింగస్వామి, నాగరాజు, అంజయ్య, నోముల రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో.... భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు ఆవిష్కరించారు. పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న అభ్యర్థులకు స్టీల్ ప్లేట్స్ అందజేశారు.

45వ వార్డులో... జిల్లా కేంద్రంలోని 45వ వార్డు విద్యా నగర్ లోని అంగన్వాడి సెంటర్ వద్ద మున్సిపల్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు.

లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....సూర్యాపేట పట్టణ లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన భారత గణతంత్ర దినోత్సవం వేడుకలలో అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జంగం మహేష్, చింత ప్రదీప్, కప్పల ఉపేందర్, షేక్ షారుక్, డిజె కరుణాకర్, సైదులు సైదులు,వెంకన్న, పాపయ్య, చిన్ని, బడుగుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘం ఆధ్వర్యంలో.. వర్తక సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై టీపిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి) :** ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావటానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అమలు కార్యక్రమం ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సులాన్‌పల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ హాజరై సంక్షేమ పథకాలను ప్రారంభించి లబ్దిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో రేషన్ కార్డుల కోసం 80,000 మంది, ఇందిరమ్మ ఇండ్ల కోసం 36వేల మంది, రైతు ఆత్మీయ భరోసా కోసం సుమారు 5000 మంది దరఖాసు చేసుకోవడం జరిగిందన్నారు. శంషాబాద్ మండలంలో కేషన్ కార్డుల కొరకు 6284 మంది, ఇందిరమ్మ ఇళ్ల కొరకు 3755 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 252 మంది దరఖాస్తు చేసుకోగా, రైతు భరోసా కొరకు 16 వేల ఎకరాల సాగు భూమిని గుర్తించి ఆ రైతుల ఖాతాలో ఈ పంట ఎకరానికి 6000 బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ...రేషన్ కార్డులది నిరంతర ప్రక్రియని జాబితాలో లేని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుంటే అర్హులను గుర్తించి వారికి కూడా విడతల వారీగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజేంద్రనగర్ ఆర్టిఓ వెంకటరెడ్డి, తహసిల్దార్ రవీందర్ దత్, ఎంపీడీవో మున్ని, ఎంపీఓ ఉషా కిరణ్, శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్.. పారిశ్రామిక దిగ్గజాలకు పద్మ అవార్డులు

కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది పారిశ్రామిక దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజం ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ప్రకటించారు. పది మందిలో అరుంధతీ భట్టాచార్య, పవన్ గోయెంకా, ఓంకార్ సింగ్ పహ్వ వంటి ప్రముఖులు ఉన్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది వాణిజ్య, పరిశ్రమల విభాగానికి చెందిన దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామికవేత్త, భారత్‌లో వాహన పరిశ్రమ శరవేగంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేసిన ఒసాము సుజుకీ (94) ఉన్నారు. మరణానంతరం ఆయనకు పద్మ విభూషణ్ ప్రకటించారు. జపాన్‌కు చెందిన వాహన సంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఆయన. భారత ప్రభుత్వంతో కలిసి మన దేశంలో మారుతీ సుజుకీ సంస్థను స్థాపించారు. ఇప్పుడు ఆ సంస్థ దేశంలోనే అగ్రగామి వాహన సంస్థగా ఎదిగింది. 1981 సమయంలో ఒసాము తీసుకున్న సాహసోపేత నిర్ణయమే ఈ సంస్థ ఆవిర్భావానికి కారణంగా చెబుతారు. 2007లో మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్ సంస్థ నుంచి భారత ప్రభుత్వం వైదొలిగింది. దీంతో సుజుకీ మోటార్ మెజార్టీ వాటా దక్కించుకుంది. మారుతీ సుజుకీ ఇండియా పేరు మార్చి సేవలందిస్తున్నారు. గత శనివారం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ఇచ్చి సత్కరించింది కేంద్రం.



ఇక నల్లి సిల్క్స్ అధినేత కుప్పుస్వామి చెట్టికి పద్మ భూషణ్ ప్రకటించింది కేంద్రం. 1958 నుంచి నల్లి సిల్క్స్ కంపెనీని నిర్వహిస్తున్నారు. 2000లో తమిళనాడు ప్రభుత్వం నుంచి కలైమామణి, 2003లో కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాలతో సత్కరించాయి. ఆయన 1940లో కాంచీపురంలో పద్మశాలీ కుటుంబంలో జన్మించారు. భారత పారిశ్రామిక రంగంలో తనదైన ముద్ర వేశారని చెప్పవచ్చు. ఇక పారిశ్రమక రంగంలో మరో వ్యక్తికి పద్మ భూషణ్ లభించింది. ఆయనే జైడస్ లైఫ్ సైన్సెస్ ఛైర్మన్ పంకజ్ పటేల్. ప్రస్తుతం ప్రపంచ 100 మంది ధనవంతుల్లో ఒకరిగా 24వ ర్యాంకులో కొనసాగుతున్నారు. విటమిన్ల తయారీ కోసం 1952లో ఆయన తండ్రి స్థాపించిన క్యాడిలా హెల్త్ కేర్‌లో 1976లో చేరి ప్రస్తుతం ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పద్మ శ్రీ అందుకున్న వాణిజ్య దిగ్గజాల్లో అరుంధతీ భట్టాచార్య ఉన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1977లో పీఓగా చేరి 2013లో ఆ బ్యాంకు ఛైర్ పర్సన్‌గానూ సేవలందించారు. ఎస్‌బీఐ తొలి మహిళా ఛైర్ పర్సన్‌గానూ రికార్డ్ సృష్టించారు. మరోవైపు.. పద్మ శ్రీ అందుకున్న పారిశ్రామిక దిగ్గజాల్లో పవన్ గోయెంకా ఉన్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ఎండీగా పదవీ విరమణ చేసిన ఆయన ప్రస్తుతం భారత్ స్పేస్ ప్రోగ్రామ్ ఇన్‌స్పేస్ ఛైర్మన్‌గా ఉన్నారు. పద్మ శ్రీ అవార్డు అందుకున్న మిగిలిన వారిలో ఓంకార్ సింగ్ పాహ్వ (అవాన్ సైకిల్స్), ప్రశాంత్ ప్రకాస్ (యాక్సెల్ పార్ట్నర్స్), ఆర్జీ చంద్రమోగన్ (హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్), సాలీ హెల్కర్ (రేష్వా సొసైటీ), సజ్జన్ భజంకా (సెంచురీ ప్లైబోర్డ్స్)

# ఉద్యోగులకు స్విగ్గీ మరో జాక్‌పాట్..

ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ మరోసారి తమ ఉద్యోగులకు జాక్‌పాట్ ప్రకటించింది. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులకు కోట్లలో ప్రయోజనం చేకూరనుంది. మరోసారి ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ ప్లాన్ ఇస్తోంది. గతేడాది నవంబర్‌లోనే ఈఎస్‌ఓపీఎస్ ఇవ్వగా మరోసారి రూ.1171 కోట్లు విలువైన షేర్లు ఇస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశీయ దిగ్గజ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థల్లో ఒకటైన స్విగ్గీ తమ ఉద్యోగులకు మరోసారి జాక్‌పాట్ ప్రకటించింది. తమ ఈ మేరకు గత గురువారం జనవరి 25వ తేదీనే స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో ఈ వివరాలు వెల్లడించింది.

'స్విగ్గీ ఈఎస్‌ఓపీ ప్లాన్ 2015, స్విగ్గీ ఈఎస్‌ఓపీ ప్లాన్ 2021లో భాగంగా మరోసారి అర్హులైన ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్స్ ఇచ్చేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అర్హులైన వారికి మొత్తంగా 2,61,93,411 ఈక్విటీ షేర్లు కేటాయించనున్నాం' అని ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. దీంతో స్విగ్గీ పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్ రూ.2.23



సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు షేర్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా ఈ షేర్లు ఇస్తోంది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారితో పాటుగా అర్హులైన కొందరు ఉద్యోగులకు సైతం ఈఎస్‌ఓపీ కింద షేర్లు కేటాయిస్తున్నట్లు సమాచారం. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులు ఒక్కసారిగా కోటీశ్వరులుగా మారిపోనున్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

ఫుడ్ డెలివరీ మేజర్ స్విగ్గీ గతేడాది 2024, నవంబర్ నెలలోనే సుమారు 500 మంది అర్హులైన ఉద్యోగులకు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా షేర్లు కేటాయించిన సంగతి తెలిసిందే. రెండు నెలల వ్యవధిలోనే మరోసారి ఈఎస్‌ఓపీ ప్రకటించింది. వివిధ ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ స్కీమ్స్ ద్వారా 2.61 కోట్ల షేర్లు కేటాయిస్తున్నట్లు స్విగ్గీ ప్రకటించింది. కోట్ల నుంచి రూ.2.26 కోట్లకు పెరుగుతుందని తెలిపింది. స్విగ్గీ మొత్తంగా మూడు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్స్ తీసుకొచ్చింది. అందలో 2015, 2021, 2024 ఉన్నాయి. మొత్తంగా 230 మిలియన్ షేర్లను కేటాయిస్తోంది.

ఈ క్రమంలో స్విగ్గీ షేరు ధర గత శుక్రవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసే నాటికి రూ.448.85 వద్ద స్థిరపడింది. ఈ సారి ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా కేటాయిస్తున్న 2.61 కోట్ల షేర్లు ఇస్తుండగా వాటి మొత్తం విలువ రూ.1171 కోట్లుగా ఉంటుందని తెలిపింది. మరోవైపు.. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త తరం కంపెనీల్లో చాలా వరకు ఈఎస్‌ఓపీ బైబ్యాక్స్ చేపట్టాయి. అందులో స్విగ్గీ, మీషో, పర్పుల్, అర్బన్ కంపెనీ, వాట్ ఫిక్స్, పాకెట్ ఎఫ్ఎమ్, దెహాత్, మైగేట్ వంటివి ఉన్నాయి.

# జీసీసీ విస్తరణ.. 1800 కొత్త ఉద్యోగాలు!




భాగ్యనగరానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరువతో పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఆర్థిక సేవల సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడుతోంది. భారీగా పెట్టుబడులు పెడుతోంది. హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తుండడం, అన్ని రకాల మౌలిక వసతులు, మానవ వనరులు అందుబాటులో ఉన్న క్రమంలో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఇటీవలే దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకున్న సంగతి తెలిసింది. ఇప్పుడు మరో సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోంది. అదే స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ యూబీఎస్. ఈ సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడతామని ప్రకటించింది. హైదరాబాద్‌లోని తమ జీసీసీ (గ్లోబల్ కేపబులిటీ సెంటర్) విస్తరిస్తామని యూబీఎస్ ఇండియా ఛైర్మన్ హరాల్డ్ ఎగ్గెర్ వెల్లడించారు. జూరిచ్‌లో కాన్ఫెడరేషన్ సూస్సీ అండ్ స్విట్జర్లాండ్ ఇన్నోవేషన్ ప్రత్యేకంగా ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్నర్‌షిప్ అగ్రిమెంట్ పెట్టుబడుల సదస్సు నిర్వహించింది. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రితో సమావేశమైనట్లు యూబీఎస్ ఇండియా ఛైర్మన్ తెలిపింది. ఈ క్రమంలోనే ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. దీని ప్రకారం వచ్చే రెండేళ్లలో హైదరాబాద్ జీసీసీ విస్తరిస్తామని తెలిపారు. దీని ద్వారా కొత్తగా 1800 మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఫైనాన్స్ సహా ఇతర కీలకమైన విభాగాల్లో యూబీఎస్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఈ జీసీసీ కేంద్రాన్ని విస్తరిస్తున్నట్లు హరాల్డ్ ఎగ్గెర్ తెలిపారు. నైపుణ్యవంతులైన మానవ వనరుల లభ్యత, ఇతర సానుకూలతలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

మరోవైపు.. భారత్‌లో ఇప్పటి వరకు ఏర్పాటైన జీసీసీల్లో 11 శాతం హైదరాబాద్‌లోనే ఉండడం విశేషం. భవిష్యత్తులో మరెన్నో జీసీసీ కేంద్రాలను హైదరాబాద్ ఆకర్షిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో మొత్తం 40 ఎకరాల్లో కొత్త డేటా కేంద్రం నెలకొల్పుతామని కంట్రోల్ ఎస్ కంపెనీ ఛైర్మన్ శ్రీధర్ పిన్నపు రెడ్డి ఇటీవలే తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న చందనవెల్లి ఇండస్ట్రీయల్ పార్కులో ఈ డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ డేటా కేంద్రం సామర్థ్యం 600 మెగావాట్లు ఉంటుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న డేటా సెంటర్ల సామర్థ్యం 52 మెగావాట్లేనని, తమ కొత్త సెంటర్ అమలులోకి వస్తే ఒక్కసారిగా సామర్థ్యం పెరుగుతుందన్నారు. అతి పెద్ద డేటా కేంద్రం అందుబాటులోకి వచ్చినట్లయితే హైదరాబాద్ ఐటీ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదునిక శీతలీకరణ వ్యవస్థలతో పర్యావరణ హితంగా ఈ కొత్త డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## గ్రీన్‌లాండ్ కోసం డెన్మార్క్ ప్రధానికి బెదిరింపులు

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజులకే డొనాల్డ్ ట్రంప్.. ఇతర దేశాలపై బల ప్రదర్శనకు దిగుతున్నారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఫోన్‌కాల్‌లో హెచ్చరించినట్టు ఆ కథనం పేర్కొన్నది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాలపాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణలో అధ్యక్షుడు ట్రంప్ తన అభిప్రాయాలను ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులు చెబుతు న్నారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ మాటల్ని డెన్మార్క్ ప్రధాని తోసిపుచ్చటంతో, ట్రంప్ మాటల ధోరణి వేరే విధంగా మారిందని, ఒక దశలో బెదిరింపులకు పాల్పడ్డారని ఆ అధికారులు పేర్కొన్నా రు. ఇద్దరి మధ్యా వాగ్వాదం కూడా చోటుచేసుకుందని, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామని ట్రంప్ చెప్పినట్టు సమాచారం. అయితే దానిని అమ్మడంపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని డెన్మార్క్ ప్రధాని సమాధానమిచ్చారట. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యామని అధికారులు వెల్లడించారు. డెన్మార్క్ తిరస్కరణతో అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీ కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే వేడుకలు.. ప్రత్యేక ఆకర్షణగా ఏపీ శకటం

దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు జరుగుతున్నాయి. ఇక రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. మరోవైపు.. దేశం మొత్తం జెండా పండుగను జరుపుకుంటున్నారు. ఇక ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌లో దేశంలోని సాంస్కృతిక గొప్పతనాన్ని, సైనిక శక్తిని ప్రదర్శించనున్నారు. ఇందుకు ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ సహా కీలక ప్రాంతాల్లో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

76%ష్ట తీవజూబఎశ్రీఅఎ ఝఎ జూఝతీఝఎవ ఫ్ ఝతీఝజఝ జూఫ్ష్ట శ్రీఅజవ బజూఝ్ఫవం%: భారతదేశం ఇవాళ 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఇందుకోసం ముమ్మరంగా దేశవ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. రిపబ్లిక్ డేలో నిర్వహించే పరేడ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ పరేడ్‌లో దేశంలోని సాంస్కృతిక గొప్పతనం, సైనిక శక్తిని ప్రపంచం మొత్తం ప్రదర్శించనున్నారు. ఈ పరేడ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహిస్తున్నారు.

ఇక రిపబ్లిక్ డేలో ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఏటికొప్పాక బొమ్మల శకటం ఈ పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏటికొప్పాక బొమ్మలు.. ఆంధ్రప్రదేశ్ కీర్తిని విశ్వవ్యాప్తం చేశాయి. సాధారణ కర్రతో తయారు చేసే ఈ ఏటికొప్పాక బొమ్మలు.. దేశవిదేశాల్లోనూ ఏపీ సృజనాత్మకతను చాటి చెబుతున్నాయి. ఎటు చూసినా నునుపుగా ఉండే ఈ కళాఖండాలు ఎన్నో ఏళ్లుగా చిన్న పిల్లలకు ఆట బొమ్మలుగా ఉంటున్నాయి. చివరికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ఏటికొప్పాక బొమ్మలను చూసి మైమరిచిపోయారు.



ఈసారి 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' (సువర్ణ భారతం: వారసత్వం, అభివృద్ధి) థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తున్నారు. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. అదనంగా దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. యాంటీ డ్రోన్ వ్యవస్థలు, ఆర్మీ హెలికాప్టర్లు, భద్రతా సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నాయి. ఈ పరేడ్‌లో టీ-90 భీష్మ ట్యాంక్, బ్రహ్మోస్ క్షిపణి వంటి అత్యాధునిక సైనిక హార్డ్‌వేర్‌లతో పాటు, స్వదేశీ తయారీ యుద్ధ ట్యాంకులు, విమానాలను ప్రదర్శించారు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 148 మంది మహిళా కవాతు బృందం ఈ రిపబ్లిక్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ సైనికులు పద్మశ్రీ సుబేదార్ మురళీకాంత్ పెట్కర్, గౌరవ కెప్టెన్ జీతు రాయ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. జనవరి 29వ తేదీన విజయ్ చౌక్‌లో నిర్వహించే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంతో రిపబ్లిక్ వేడుకలు ముగియనున్నాయి.

ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఈ ఏడాది ముఖ్య అతిథిగా రిపబ్లిక్ డే వేడుకలకు హాజరయ్యారు. సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యం, ఏకత్వం, సమానత్వం, అభివృద్ధి, సైనిక పరాక్రమాల సంబంధించిన సమ్మేళనం ఆ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కనిపిస్తోంది. ఇక ఈ రిపబ్లిక్ డే వేడుకలను వీక్షించేందుకు దాదాపు 10 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం కల్పించారు.

ఇక 76వ రిపబ్లిక్ డే సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయులైన మహిళలు, పురుషులకు హృదయ పూర్వక నమస్కారాలు అంటూ పేర్కొన్నారు.

మన ప్రజాస్వామ్యం, గౌరవం, ఐక్యత పునాది మీద సాగుతున్న ఈ మహోన్నత ప్రస్థానాన్ని గుర్తుచేసుకునే సందర్భం ఇదేనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక రోజు అని.. మన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు.. మరింత బలమైన, సమృద్ధిగా ఉండే భారతదేశాన్ని నిర్మించేందుకు మనం చేసే ప్రయత్నాలను పెంపొందించాలని ఆకాంక్షించారు.

# నా ఇన్‌స్టాగ్రామ్ హ్యాక్ అయింది..

ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన కనిపిస్తోంది. అయితే తాజాగా మోనాలిసా ఒక కొత్త వీడియోను రిలీజ్ చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయినట్లు ఆ వీడియోలో మోనాలిసా వెల్లడిం చింది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు.. తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టడంతో స్వగ్రామానికి వెళ్లిపోయిన మోనాలిసా.. తన ఇల్లుకు సంబంధించిన వీడియోను తాజాగా ట్విటర్‌లో షేర్ చేసింది. గత కొన్ని రోజులుగా ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చూసినా.. ఏ మీడియాల్లో చూసినా మోనాలిసా భోస్లే ఫోటోలు, వీడియోలే వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు ఆమె ఫోటోలు, వీడియోలను తెగ వైరల్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ తీసిన వీడియో తెగ వైరల్ కాగా.. అందులో ఉన్న మోనాలిసా.. అందరి దృష్టిని ఆకర్షించింది. తేనెకళ్లు, డస్కీ స్కిన్, స్వచ్ఛమైన చిరునవ్వుతో యూత్‌ను మత్తెక్కిస్తోంది. దీంతో మహా కుంభమేళాకు వెళ్లిన భక్తులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా ప్రతినిధులు.. మోనాలిసా వెంటపడుతున్నారు. ఈ క్రమంలోనే అక్కడికి వచ్చే వారి తాకిడి తట్టుకోలేక మోనాలిసా తండ్రి ఆమెను తమ స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు పంపించేశారు. ఈ క్రమంలోనే ఇటీవలె తన స్వస్థలానికి వెళ్లిన మోనాలిసా.. తన సోషల్ మీడియా అకౌంట్‌ను ఎవరో హ్యాక్ చేశారని తెలిపింది. తనను సపోర్ట్ చేస్తూ.. తనపై ప్రేమ చూపిస్తున్న వారందరికీ మోనాలిసా థ్యాంక్స్ చెప్పింది. ఈ క్రమంలోనే తన గ్రామం, తన ఇల్లు గురించి వివరించింది. తమ కుటుంబం నివసించే ఇల్లు ఎలా ఉందో అందులో చూపించింది. అది మా సొంత ఇల్లు అని.. ఆ గ్రామంలో 100 మందికి పైగా జనం ఉంటున్నారని పేర్కొంది. తాను మహా కుంభమేళాలో పూసల దండలు, రుద్రాక్షలు అమ్మడానికి ప్రయాగ్‌రాజ్ వెళ్లినట్లు చెప్పింది. అయితే తాను సోషల్ మీడియాలో ఓవర్‌నైట్‌లో వైరల్ అయి.. సెలబ్రిటీని కావడంతో అక్కడ దండలు అమ్మడం కుదరలేదని చెప్పింది. ఒకానొక దశలో తనను కాపాడటం కూడా తన కుటుంబ సభ్యులకు కష్టంగా మారిందని తెలిపింది. అదే సమయంలో ప్రస్తుతం తన ఇన్‌స్టాగ్రామ్ ఐడీని కూడా ఎవరో హ్యాక్ చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన ఐడీని హ్యాక్ చేసిన తిరిగి ఇవ్వాలని.. తాను ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఎంతో కొంత సంపాదించాలనుకున్నానని మోనాలిసా వెల్లడించింది. తనకు సోషల్ మీడియాలో సపోర్ట్ చేస్తున్న ప్రతీ ఒక్కరికీ మోనాలిసా ధన్యవాదాలు తెలిపింది. అన్ని పరిస్థితులు బాగుంటే మరోసారి కుంభమేళాకు వస్తానని మోనాలిసా స్పష్టం చేసింది. ఇటీవల మహా కుంభమేళాలో వైరల్ అయిన మోనాలిసాను చూసేందుకు అక్కడికి వెళ్లిన యూత్, భక్తులు, మీడియా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు తెగ వెంటపడ్డారు. ఆమెతో ఫోటోలు దిగేందుకు, ఇంటర్వ్యూలు తీసుకునేందుకు ఎగబడ్డారు. ఆమె ఎక్కడికి వెళ్లినా వెంబడిస్తూ.. తెగ ఇబ్బంది పెట్టారు. దీంతో ఆమె వ్యాపారం తగ్గిపోయింది. ఇక మోనాలిసాను కాపాడుకునేందుకు ఆమె కుటుంబ సభ్యులు ఎప్పుడూ వెంట ఉండటంతో వాళ్ల వ్యాపారం కూడా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అక్కడే ఉంటే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని భావించిన మోనాలిసా కుటుంబం ఆమెను తమ స్వగ్రామానికి పంపించేశారు. వల ఆమె రైలులో ఇంటికి వెళ్తూ.. వీలైతే మళ్లీ కుంభమేళాకు వస్తానని తెలిపింది.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో 'ఫింగర్ ప్రింట్' ట్విస్ట్..!

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ దాడి కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో అరెస్టైన నిందితుడి ఫింగర్ ప్రింట్‌తో సైఫ్ నివాసం నుంచి సేకరించిన 19 నమూనాలతో సరిపోలడం లేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. సైఫ్ ఇంటి నుంచి సేకరించిన నమూనాలను సీఐడీ ఫింగర్ ప్రింట్ బ్యూరోకు ముంబయి పోలీసులు పంపినట్టు తెలిపాయి. మొత్తం 19 నమూనాలను నిందితుడు షరీఫుల్ వేలిముద్రలతో సరిపోల్చగా.. ఏ ఒక్కటీ మ్యాచ్ కాలేదని తెలిసింది. దీంతో మరికొన్ని నమూనాలను పరీక్షల కోసం పోలీసులు సేకరించనున్నారు.

బంగ్లాదేశ్ జాతీయుడు షరీఫుల్ ఫకీర్ (30)ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జనవరి 15న అర్ధరాత్రి సైఫ్ అలీఖాన్ ఇంటిలోకి చొరబడిన నిందితుడు.. ఆయనపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. సైఫ్‌ను ఆరుచోట్ల పొడవ.. వెన్నుముక సమీపంలో బలమైన గాయమైంది. కారు డ్రైవర్ అందుబాటులో లేకపోవడంతో ఆటోలోనే సైఫ్‌ను లీలావతి ఆసుపత్రికి తరలించారు. కత్తి పోటుకు వెన్నుముక నుంచి ద్రవం కూడా బయటకు వచ్చినట్టు వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న సైఫ్.. గత మంగళవారం ఇంటికి చేరుకున్నారు. నిందితుడు షరీఫుల్ బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా చొరబడి.. తన పేరును విజయ్ కుమార్‌గా మార్చుకున్నాడు. అయితే, ఓ వ్యక్తి తనకు నకిలీ పత్రాలతో భారత పౌరసత్వం ఇప్పించడానికి డబ్బులు అడిగాడని, అందుకే సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లానని నిందితుడు విచారణలో వెల్లడించారు. ఈ క్రమంలో ఆ వ్యక్తి ఎవరు? అని పోలీసులు ఆరా తీస్తున్నారు.

సైఫ్ నివాసంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయిన నిందితుడిని గుర్తించడంలో సహాయం కోసం పశ్చిమ రైల్వేను ముంబయి పోలీసులు సంప్రదించారని ఆ వర్గాలు తెలిపాయి. నిందితుడు బాంద్రా స్టేషన్‌లో రైలు ఎక్కాడని, రైల్వే ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించి నిందితుడితో



సరిపోలిన కొంతమంది అనుమానితులను షార్ట్‌లిస్ట్ చేశాయని తెలిసింది. అనుమానితుడు ఆ భవనం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు అస్పష్టంగా ఉండటం వల్లే ఇలా జరిగిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా షరీఫుల్‌ను అరెస్టు చేయగా.. కేసులో మరిన్ని బలమైన సాక్ష్యాలను సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
27 జనవరి 2025

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చింతలమానేపల్లి, జనవరి 26 (జనంసాక్షి)**



: మండల కేంద్రంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా బాబాపూర్ గ్రామంలో ఆదివారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి, ఎమ్మెల్సీ దండే విట్టల్, అదనపు కలెక్టర్ డేవిడ్ పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉద్దేశించి ఎమ్మెల్సీ దండ విట్టల్ మాట్లాడుతూ, ముందస్తు నిర్వహించిన గ్రామ సభలలో తీసుకున్న దరఖాస్తుల ను పరిగణంలో తీసుకొని అమలు చేస్తూ, కొంతమంది లబ్ధిదారుల పేర్లు రాకున్నప్పటికీ, ఎవరు కూడా అపోహలకు గురికావద్దు, ఈ పథకాలు నిరంతర ప్రక్రియ కాబట్టి, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆరోజు డిసెంబర్ 23న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో మీ అందరికీ తెలుసు అన్నారు. విడతలవారీగా ఇప్పుడు నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేకూరెందుకు, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తున్న శుభ సందర్భంలో గత ప్రభుత్వం డబ్బులు బెడ్రూంలు మంజూరు చేసినప్పటికీ, ఏ పల్లెలో కానీ, ఏ గ్రామాలలో కానీ అమలైన దాఖలాలు లేవన్నారు. కాబట్టి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు కట్టెందుకు ప్రభుత్వ సాయంతో నిర్మించేందుకు కృషి చేస్తుందన్నారు. జిల్లాలో గిరిజన కుటుంబాలు అధికంగా ఉన్నందున మరో వెయ్యి నుండి పదిహేను వందల ఇండ్లు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ నాలుగు పథకాల కు అర్హులు పై వివరించి ప్రజలకు విన్నవించారు. అనంతరం నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, నాయకులు దుబ్బుల నానయ్యా ఉమ మహేష్ చాప్లి సుధాకర్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తాసిల్దార్ మునవర్ షరీఫ్, ఎంపీఓ సుధాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కార్తికేశ, ఏపీవో గోవర్ధన్ సింగ్, సిఐ ముత్యం రమేష్, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం



బహదూర్ ఖాన్ పెట్లో 4 పథకాలను లాంఛనంగా ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి) :**

ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా కార్యాచరణ ఉండాలని రూపొందించామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూటికి నూరు శాతం అమలు కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీని బహదూర్ ఖాన్ పేట గ్రామంలో లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు ధృవపత్రాలను నరేందర్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్న అంశం రాష్ట్ర ప్రజలందరికీ శు భసూచకం అన్నారు. కొత్తగా లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. లబ్ధిదారు ఇల్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరెడ్డి, ఎంపి ఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ ఓ రాజు, ప్రత్యేక అధికారి వినయ్ సాయి, ఎంఏఓ సత్యం, ఏపిఓ శోభరాణి , పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామస్తులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానపరిచిన బిజెపికి గుణపాఠం చెప్పాలి

### ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్, జనవరి 26 (జనంసాక్షి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానపరిచిన బిజెపి పార్టీకి దేశ ప్రజలు గుణపాఠం చెప్పాలని, నాడు బ్రిటిష్ ప్రభుత్వ చేతిలో, నేడు సంఘ్ పరివార్, బిజెపి ప్రభుత్వంలో భారతదేశం బందీగా అయిందని.. సంఘపరివార్, బిజెపిల నుండి దేశాన్ని విముక్తి చేయాలని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలామ్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ జాతీయ పతాకాన్ని దారుస్సలాంలో ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచారు. దేశ ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలో ముందంజలో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది ముస్లింలు తమ ప్రాణాలను ఎదురొడ్డి పోరాడి అమరులయ్యారని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగాన్ని పరిగణలోకి తీసుకోకుండా బీజేపీ ప్రభుత్వం.. సంఘ్ పరివార్ తన సొంత ఎజెండాగా మార్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించినటువంటి స్వాతంత్రాన్ని, దేశ ప్రజలకు రాజ్యాంగ హక్కులు కల్పించినటువంటి గణతంత్ర్యాన్ని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. గణతంత్రం సిద్ధించి నేటికి 76 ఏండ్లు పూర్తయినా దళితులు, ముస్లింలు దేశంలో స్వేచ్ఛ వాయువులు పీల్చుకోలేక పోతున్నారని దుయ్యబట్టారు.



ధరించే దుస్తులపై, తినే ఆహార పదార్థాలపై దళితులకు దేవాలయాల ప్రవేశంపై అణగారిన వర్గాలపై అణిచివేత వంటి ఎన్నో ఆంక్షలు సవాళ్లు దేశంలో పౌరులు ఎదుర్కొంటున్నారని మండి పడ్డారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి బిజెపి ఈదేశాన్ని హిందుత్వ కేంద్రంగా మార్చాలని చూస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో దళిత, ముస్లింలపై సాంస్కృతిక దాడి జరుగుతోందని, బిజెపి కుట్రలను, ముక్తకంఠంతోతో ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఖమరుద్దిన్, కోశాధికారి ఇబ్రహీం, కార్పొరేటర్ ఫిరోజ్ అఖిల్, శర్ఫుద్దీన్, నాయకులు అలిబాబా, అజర్, షేక్ అయ్యూబ్, షాకిర్ నఖ్వి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిడ్ మానేర్ ప్రాజెక్టులో రెపరెపలాడిన జెండా

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనంసాక్షి)**

మద్యమానేరు ప్రాజెక్టులో ముంపునకు గురైన కొడుముంజ గ్రామములోని పాత గ్రామపంచాయతీ ప్రాంగణంలో మత్స్యకారులు ఆదివారం మువ్వనజెండాను ఎగరవేశారు. గ్రామం నీటిలో మునిగిపోయినప్పటికీ ఆ గ్రామంలోని మత్స్యకారులు తేప్పలపై వెళ్లి దేశభక్తి చాటేందుకు జెండాను ఆవిష్కరించడంతో పలువురు వారిని అభినందించారు.



# దేశ విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు.

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

**తాండూరు జనవరి 26 (జనం సాక్షి)**



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సబ్ కలెక్టర్ ఉమా శంకర్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 26 అనేది స్వాతంత్ర్య భారతదేశం నుంచి గణతంత్ర భారతదేశంగా ఆవిర్భవించిన రోజు. ప్రపంచంలోనే భారతదేశం అత్యంత గొప్ప దేశంతో పాటు అత్యధిక వనరులు కల్గిన దేశం. భారతదేశం. ప్రపంచంలోనే అన్ని దేశాలు మన భారతదేశం వైపు చూడాలంటే దానికి నేటితరం విద్యార్థులు, యువత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశానికి గొప్ప సంపద ఏదైనా ఉందా అంటే తరగతి గదుల్లో ఉన్న విద్యార్థుల భవిష్యత్తులోనే ఉంది. విశిష్టమైన జనవరి 26నే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు మేలు చేయాలనే ఆలోచనతో మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టబోతున్నాం. ప్రజాపాలన ఏర్పాటు అయిన సంవత్సర కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ, మంచి చేయాలనే విధంగా రాష్ట్రంలో పాలన సాగుతుం ది. ఏడాది పాలనలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. తాండూరు నియోజకవర్గ విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి 2025 కప్పు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.

# వ్యవసాయ మార్కెటింగ్పై ప్రతిపాదిత జాతీయ విధాన చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)**

రాతపూర్వకముగా రాసియిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ట్రాక్టర్ లతో ఆదివారం నిరసన తెలిపారు. ఏఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.లాల్ కుమార్ మట్లాడుతూ..."భారత రైతులు లేవనెత్తుతున్న డిమాండ్లను విస్మరించవద్దని ప్రధానమంత్రి అభ్యర్థించడం, డిసెంబర్ 9, 2021 నాటి లేఖలో తన ప్రభుత్వం ఎస్కేఎం కి చేసిన వాగ్దానాలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫ్పలమవుతుంది. కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తూన్న ఉదాసీనత పట్ల తీవ్ర ఆందోళనతో రైతాంగం ఇబ్బంది పడుతుంది.




రైతులను మరింత పేదరికంలోకి నెట్టి, రుణగ్రస్తులను చేస్తుంది. వారి భూమి మరియు స్వేచ్ఛ రెండింటినీ కోల్పోతుంది. ఈ విధానం ఎంఎస్ఎం మరియు ప్రభుత్వ సేకరణతో పాటు పిడిఎస్ రేషన్ పంపిణీపై పూర్తిగా మౌనంగా ఉంది, ఇది రైతు వ్యతిరేక, పేద కార్మికుల వ్యతిరేక ధోరణిని బహిర్గతం చేస్తుంది. ఈ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాన్ని దయచేసి పరిశీలించి, దీనికి వ్యతిరేకంగా మీ బలమైన స్వరాన్ని వినిపించాలని మేము మిమ్మల్ని కోరుతున్నాము. తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి తిరుపతి,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు టి. శ్రీనివాస్,ఐఎఫ్ టియు నాయకులు మల్లన్న,అరుణ,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్,ఏఐకెఎంఎస్ నాయకులు గొగర్ల శంకర్,ఏకెఎంఎస్ నాయకులు భానేశ్,చందు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ప్రత్యేకాధికారి

**తుర్కయంజాల్ జనవరి 26 (జనం సాక్షి)**

రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ఆదివారంతో ముగిసింది. దీంతో ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్, పెద్ద అంబర్పేట, ఆదిబట్ల మున్సిపాలిటీలకు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ను ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ప్రత్యేకాధికారి

**తుర్కయంజాల్ జనవరి 26 (జనం సాక్షి)**

రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ఆదివారంతో ముగిసింది. దీంతో ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేకాధి కారులను ప్రభుత్వం నియమించింది. ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్, పెద్ద అంబర్పేట, ఆదిబట్ల మున్సిపాలిటీలకు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ను ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తాం

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనంసాక్షి):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ఉద్దేశంతో అయితే ప్రజా పాలన అందిస్తున్నారో, ఆ కోరిక నెరవేరాలని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆదివారం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు, పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ఎట్లఎర్రవల్లి గ్రామంలో ప్రజాపాలన నాలుగు సంక్షేమ పథకాలను సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించి పథకాలలో అర్హులైన వారికి ధ్రువపత్రాలను పంపిణీ చేసిన చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచారని, రైతు రుణ మాఫీ చేశామని తెలిపారు. ఈరోజు నుంచి భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ పథకం కింద రూ. 12000 ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య,మండల స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్ రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, డిటి మధు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశం, ఎంపిఓ శ్రీనివాస్, తౌసీఫ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెూప్ ఫౌండేషన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి జనవరి 26( జనంసాక్షి)**

చందానగర్ హుడా కాలనీ లో గల హెూప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండా ను హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం 76 వ ఘనతంత్ర దినం గురించి వివరించి, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రము లో సభ్యులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మారం ప్రసాద్, నక్క శ్రీను, ప్రకాష్, శ్రీనివాస్, విజయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

## శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎల్వి సూర్యనారాయణ

**నస్పూర్, జనవరి 26, (జనంసాక్షి):**



సింగరేణి ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్వి సూర్యనారాయణ పిలుపునిచ్చారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం,ప్రగతి స్టేడియంలో జాతీయ జెండాను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్వి సూర్యనారాయణ ఆవిష్కరించి, గణతంత్ర వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో ఈ ఆర్థిక సంవత్సరం 66.40 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం కాగా,ఇప్పటివరకు 50.85 లక్షల టన్నులకు చేరుకోవాల్సి ఉండగా,42 లక్షల టన్నుల ఉత్పత్తితో 83 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు.శ్రీరాంపూర్ ఏరియాలో కారుణ్య నియామకాల ద్వారా 3,592 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రిటైర్డ్ అయిన 9,120 మందికి సిపిఆర్ఎంఎస్ కింద మెడికల్ కార్డులు అందజేయడం జరిగిందని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కొరకు లక్షలాది మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నామని తెలిపారు.సింగరేణి పరిసర ప్రాంతాల అభివృద్ధి కొరకు సింగరేణి సంస్థ 11.31 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు.నిరుద్యోగులకు ఆర్మీ, పోలీస్ ఉద్యోగాల కొరకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.అనంతరం విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు, 2024వ సంవత్సర ఉత్తమ ఉద్యోగులు, అధికారులకు,సింగరేణి పాఠశాల ,పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థిని,విద్యార్థులకు, మార్చ్ ఫాస్ట్ లో గెలుపొందిన వారికి, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి,కోలిండియా స్థాయిలో కల్చరల్ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుపొందిన జంపయ్యకి జనరల్ మేనేజర్ బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్ సత్యనారాయణ,సేవా అధ్యక్షురాలు మాలతి,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, ఏజిఎం ఫైనాన్స్ మురళీధర్,ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ఆర్పి
ఓసిపి ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్,ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్,ఐకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవి రెడ్డి,ఆర్కే 5 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్,ఎస్ఆర్పి 1,3 గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర్లు,డీజీఎం పర్సనల్ పి అరవిందరావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్,ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు,డివై సిఎమ్ఓ డాక్టర్ పి రమేష్ బాబు,సిహెచ్పి ఇన్చార్జి చంద్రలింగం, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**రాయపర్తి,జనవరి 26(జనంసాక్షి):**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.రాయపర్తి మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల తుది లబ్ధిదారును ఎంపిక చేసి,అర్హులైన లబ్ధిదారులందరికీ మంజూరైనా పత్రాలను అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విని అనంతరం పథకాల పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాల అర్హులైన వారికి మంజూరైన పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

జిహెచ్ఎంసి మినహా రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో నేడు
పథకాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏవో వీరభద్రం ,ఎంపీఓ కూచన ప్రకాష్,ఏపీవో కుమార్, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి,బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షమ పథకాలు అందిస్తాం

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)**

ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి, సమస్యలు పరిష్కరించి ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్కు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో పరేడ్ ముందుకు సాగిన జిల్లా కలెక్టర్ కు పోలీసులు ప్రత్యేక కవాత్ నిర్వహించి గౌరవ వందనం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వరంగల్ ఈస్ట్, జనవరి 26 (జనం సాక్షి)**

: 76 వ గణతంత్ర దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం భవనం ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పోలీస్ అధికారులు, సాయుధ పోలీసులు ఇతర పోలీస్ సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు
. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం తో పాటు చిన్నారులకు స్వీట్ అందజేశారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**స్టేషన్ ఘన్పూర్, జనవరి 26 ( జనం సాక్షి)**



**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం**
**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

: నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం అని,ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు అని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తానేదార్ పల్లి గ్రామం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రెషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభో త్సవ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై నాలుగు పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ప్రభుత్వ పథకాల సంబంధించి న పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు.6 గ్యారంటీ అమల్లో భాగంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేశామని, ఇంకా ఎవరైనా అర్హులుఉంటే వారికికూడా అందజేయడం జరుగుతుం దన్నారు. ఇన్ని పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ను ఆదరించాలని అన్నారు. రాష్ట్రంలో అప్పులు, వడ్డీలు కడితూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్,డిపిఓ స్వరూప రాణి, తాహసిల్దా ర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీఓ నర్సింగా రావు,ఏవో చంద్రన్ కుమార్, ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్రఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుం ట్ల శిరీష్ రెడ్డి, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, అజయ్ రెడ్డి,పల్లె రవి, నాగరబో యిన యాదగిరి, కొలిపాక సతీష్,యాకయ్య, దుంపల పద్మా రెడ్డి,జీడి రమేష్, కిషన్ రాజ్, అయిత వీరేశం, గన్ను నరసింహులు, ఎల్లయ్య, చంద్రయ్య, కుమార స్వామి, లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి, కృష్ణం రాజు, దుంపల సురేష్, గాదే సుధాకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య వృత్తిలో ఉత్తమ సేవలకు పురస్కారాలు

**నిర్మల్ రురల్,జనవరి26 (జనంసాక్షి)**

76వ గణతంత్రదినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఏరియా ఆసుపత్రిలో జరిగిన వేడుకల్లో ఏరియా హాస్పిటల్స్ సూపర్డెంట్ గోపాల్ సింగ్ పలువురు ఉద్యోగులకు ఉత్తమ సేవ పురస్కార అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో పోస్టుమార్టం చేస్తూ సేవలందిస్తున్న జింక నవీన్, పవన్ కళ్యాణ్ కు రిపబ్లిక్ డే ఉత్తమ సేవ పురస్కార అవార్డు మెమొంటోను అందజేశారు.ఈ సందర్భంగా వైద్య ఉద్యోగులను సిబ్బంది అధికారులు అభినందించారు.ఈకార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసమే సంక్షేమ పథకాలు

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు**

**లక్షెట్టిపేట, జనవరి 26 (జనంసాక్షి)**

లక్షెట్టిపేట మండలం లో ని కొత్తూర్ గ్రామపంచాయతీ లో ఏర్పాటు 4 సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు అర్హత పత్రాలను అందజేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , అధికారులు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని... ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్క పేద కుటుంబం ను అందుకుంట మని, అరుహులు అందరికి ఇందిరామ్మ ఇల్లు అందేలా చూస్తామని, ఎవ్వరికీ రాలేదు అని ఇబ్బంది పడ్డదు, పేదకుటుంబం ను ఆదుకోవడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని తెపిపారు... ఈ కార్యక్రమం లో ఎమ్మెర్వో దిలీప్, ట్రైకర్ చేర్మెన్ కొట్నాక్ తిరుపతి లక్సెట్టిపేట్ మండల అధ్యక్షులు పింగళి రమేష్,మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండా బుచ్చన్న,తెలంగాణ ప్రాంతీయ రవాణా సంస్థ జిల్లా మెంబెర్ అంకతి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, పూర్ణచేందర్ రావు, చెల్ల నాగభూషణం లబ్ది దారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆమోదంతో సంక్షేమ పథకాల అమలు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి)**



: ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల ఆమోదంతోనే అమలు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాలోని హాజీపూర్ మండలం ర్యాలీ, గడ్ పూర్ గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు లతో కలిసి లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందజేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన, కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలలో అందిన దరఖాస్తుల ప్రకారంగా అర్హుల జాబితాను రూపొందించి గ్రామ సభలు, వార్డు సభలలో చదివి వినిపించి జాబితాలో రాని అర్హుల
నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

# నిత్య జనగణమన ప్రథమ వార్షికోత్సవం.

**జాతీయ జెండా ఆవిష్కరించిన బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్.**

**బెల్లంపల్లి, జనవరి 26, (జనంసాక్షి)**

బెల్లంపల్లి పట్టణంలో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పోలీసు శాఖ సహకారంతో నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం గణతంత్ర దినోత్సవం రోజుకు ప్రథమ వార్షికోత్సవం పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద 40 అడుగుల ఎత్తయిన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశ భక్తి, సమైక్యత భావం పెరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సంవత్సరం నుండి నిర్వహిస్తున్న జనహిత సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి బ్రాంచి పాఠశాల విద్యార్థులతో బ్రాంచి పాఠశాల నుండి రామ టాకీస్ చౌరస్తా వరకు 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకం తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ప్రజల్లో దేశ భక్తిని సమైక్యత భావాన్ని పెంపొందించేందుకు, దేశం కోసం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాలను, సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి మనకు భద్రత కల్పిస్తున్న సైనికులని గుర్తు చేసుకొని జాతీయ గీతాన్ని గౌరవించాలి అనే సద్దుదేశంతో జనవరి 26 వ తేదిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా ప్రారంభించబడిందని అన్నారు. బెల్లంపల్లి పోలీసు శాఖ, ప్రజల సహకారంతో ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. గత సంవత్సరం కాలంగా ప్రతి రోజు ఉదయం 8 గంటలకు నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం విజయవంతం కొరకు సహకారం అందిస్తున్న పోలీసు శాఖకు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, మీడియ సోదరులకు, ప్రజలకు మైక్ సెట్ ఫిటింగ్, కేబుల్ నిర్వాహణ చూస్తున్న అన్వేష్, పోలీసు స్టేషన్ లో మైక్ ఆపరేట్ చేస్తున్న రాజేశ్వర్, కాంట చౌరస్తా వద్ద బాధ్యత నిర్వర్తిస్తున్న షఫీ, తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద భాద్యత నిర్వర్తిస్తున్న చిప్ప అజయ్, భగత్ సింగ్ విగ్రహం చౌరస్తా వద్ద భాద్యత నిర్వర్తిస్తున్న సుంకె సతీష్, జాతీయ జెండాలు అందించి కార్యక్రమ విజయ వంతం కొరకు సహకరించిన ఆలిబాయ్, పెద్ద జాతీయ జెండా ఏర్పాటు కోసం సహకారం కొండబాబు మెస్త్రి, ప్రతి రోజు సహకారం అందిస్తున్న జనహిత సబ్యులకు మరియు వాకర్స్ అసోసియేషన్ సబ్యులకు, భవన నిర్మాణ కార్మికులు, కూరగాయల వ్యాపారులకు, వ్యాపారులకు, ఆటో డ్రైవర్లకు, ఆర్టీసీ డ్రైవర్ లకు, ద్విచక్ర వాహన దారులకు, బాటసారులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారం ఎల్లవేళలా ఇలాగే కొనసాగిస్తూ నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం ద్వారా బెల్లంపల్లి పట్టణాన్ని రాష్ట్రంలో ప్రత్యేక స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ దేవయ్య, బ్రాంచి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది ,జనహిత సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణలో కామారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిది జనవరి 26 (జనం సాక్షి)**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో పతాకావిష్కరణ గావించారు. కలెక్టరేట్ లో జరిగిన వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , ఎస్పీ సింధు శర్మలు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. సి.ఎం.కప్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం విరాళాలు అందించిన సఫల ఫార్మా ఇండస్ట్రీస్ ఏం.డి. పైడి ఎల్లారెడ్డి, గాయత్రి షుగర్ ను ఏం.డి. వేంకటేశ్వర రావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,అసిస్టెంట్ ఎస్.పి. చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
27 జనవరి 2025

## తెలంగాణ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేస్తాం
- రాష్ట్రంలో రైతులు మహిళల సంతోషమే మాకు కావాలి
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- నందిగామ మండలంలో నాలుగు పథకాల ప్రారంభం
- టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నందిగామ జనవరి 26 (జనం సాక్షి) :** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నామని,ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంగా దూసుకుపోతుందని, ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నామని, మాది మాటల ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వమని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథి టిపిసిసిచీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి ఆదివారం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఆయన చేసిన అప్పులను చెల్లిస్తూ తెలంగాణను అన్ని రంగాలలో ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారనన్నారు. కెసిఆర్ చేసిన ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుకు తమ ప్రభుత్వం ప్రతినెల వడ్డీ కడుతున్నామన్నారు. తమ అధినేత సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిమిషం జనం కోసం పనిచేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందజేస్తామని భరోసా ఇచ్చారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దోచుకోవడం దాచుకోవడమే తప్ప ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని దీమా వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు టి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ అబ్జర్వర్ కుసుమ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ అబ్దుల్ ఫైయోమ్, డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు ఫయూమ్ కురేసి, మాజీ ఎమ్మెల్యేలు భీశ్వ కిష్టయ్య,చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, తాహసిల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఎం అంజన్ కుమార్ గౌడ్ ,సీతారాం, సుక్య నాయక్, కబ్రు చౌహన్ పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

- మృతులు మధ్యప్రదేశ్ భోపాల్‌కు చెందిన వలస కార్మికులుగా గుర్తింపు

**వరంగల్ ఎంజీఎం/వరంగల్ ఈస్ట్, జనవరి 26(జనంసాక్షి):** వరంగల్ జిల్లాలోని, మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలు, కారు పైన పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు మృతి చెందారు. మరొకరు ఎంజీఎం లో చికిత్స పొందుతున్నారు. వీరందరూ ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నారు. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మధ్యప్రదేశ్ భోపాల్ ప్రాంతంలోని లలితా నగర్, పోలార్ కు చెందిన వలస కార్మికుడైన సంతోష్ చౌహాన్ (48), ఆర్తి చౌహన్ (20), కిరణ్ చౌహాన్(12) లు ఘటనలోనే మృతి చెందారు. అతని కుమారుడైన కన్నా చౌహన్ ( 7) చికిత్స పొందుతూ ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందాడు. అలాగే సంతోష చౌహన్, భార్య చామా భాయ్ (40), ముఖేష్ (20) లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదానికి గుర్రైన ఇద్దరు ఆటో డ్రైవర్లు వరంగల్ లోని ఎస్ ఆర్ ఆర్ తోటకు చెందిన రాపర్తి సాగర్ (45) రెండు కాళ్లకు తీవ్ర గాయమై చికిత్స పొందుతున్నాడు.మరొక ఆటో డ్రైవర్ మొహమ్మద్ షకిల్ పున్నేరువాసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**బాధితులను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ**

ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబానికి మంత్రి కొండా సురేఖ పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎంలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.





**ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

ఖమ్మం – వరంగల్ మామునూరు హైవే రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఖమ్మం నుంచి ఐరన్ లోడ్ తో వరంగల్ వైపు వస్తున్న భారీ వాహనం అదుపుతప్పి అటువైపు వెళుతున్న రెండు ఆటో లపై పడడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరూ ఎంజీఎం లో ఒక్కరూ చనిపోయారు. గాయపడ్డ ఇద్దరిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులను స్వస్థలాలకు తరలించాలని.. నిమిత్తం 108 వాహనాల ద్వారా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స ఆ దించుటకు ఎంజిఎంకు పంపిస్తూ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు. ట్రక్ డ్రైవర్ మద్యం త్రాగి డ్రైవ్ చేయడం కారణంగానే ప్రమాదం జరిగిందని, అతన్ని మామునూరు పోలీసుల కస్టడీలో అన్నారు. అనంతరం ఎంజీయంలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు.ఈ ఘటనా స్థలంలో సిపి అంబర్ కిషోర్జ ,డీసీపీ రవీందర్ , మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాసిల్దార్ లో నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి. ఈఈ జితేందర్ రెడ్డిఎం. హెచ్.ఓ సాంబశివరావు ఉన్నారు.







## డబ్బులెలా ఇవ్వరో మేమూ చూస్తాం

- ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటి?
- బండి సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గరంగరం

**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** 'బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదు. ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వరా?... ఎలా ఇవ్వరో తామూ చూస్తాం' అంటూ పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఆయన మీడియాయూ సమాటవేశంలో మాట్లాడారు. ఇందిరమ్మపై అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. 10 నెలల కాలంలో జీఎస్టీ రూపంలో రూ.37 వేల కోట్ల రూపాయలు కేంద్రం వసూలు చేసిందని, మరి కేంద్రం తెలంగాణకు ఇచ్చిందెంత? అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. దీన్ దయాల్ అంత్యోదయ, దీన్ దయాల్ గృహజ్యోతి లాంటి పేర్లు పథకాలకు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. వీళ్లేమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేశారా? తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క రూపాయన్న కేంద్రం నుంచి అదనంగా తెచ్చారా? అంటూ పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. కాగా కేంద్రంఇచ్చే నిధులతో అమలయ్యే పథకాలకు ప్రధాని ఫొటోను వాడకుంటే తామే లబ్దిదారులకు నేరుగా నిధులు ఇచ్చేలా ఆలోచన చేస్తామంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. 'కేంద్రం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాలకు మళ్లిస్తున్నాయి. గతంలో నేను నిలదీయడం వల్ల వరంగల్, కరీంనగర్ స్మార్ట్‌సిటీ నిధులను గత ప్రభుత్వం విడుదల చేసింది. ఇకపై కేంద్ర నిధులతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, అలాగే రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని ఫొటో ఉండాల్సిందే. లేకపోతే ఆయా పథకాలకు నిధులు నిలిపివేస్తాం' అంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.



## ప్రాణాలు పోయినా సరే వెనక్కి తగ్గేదేలే

- పెద్ద ధన్వాడలో 4వ రోజు రిలే నిరాహార దీక్షలు



**రాజోలి, జనవరి 26 (జనంసాక్షి) :** పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటయ్యే పరిసర గ్రామాల్లో రోజురోజుకు ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా చిచ్చు రగులుతూనే ఉంది. ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయొద్దంటూ ఆదివారం కుర్వ సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామాల రైతులు 4వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. 29 ఎకరాల పంట భూముల్లో గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇథనాల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తుండటంతో రైతులు రోజుకో నిరసన తెలుపుతున్నారు. ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం దిగొచ్చి ఫ్యాక్టరీ పనులు నిలిపే వరకు ప్రతిరోజూ నిరసన కార్యక్రమాలు చేపడతామని ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు తెలిపారు. ఈ ధర్నాకు వివిధ ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించి ధర్నాలో పాల్గొన్నారు. కంపెనీ ఏర్పాటు వల్ల గాలి నీరు కాలుష్యం అవుతాయంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. పరిశ్రమ ద్వారా ప్రజలకు చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురవుతారని, భూగర్భజలాలు కలుషితమై భవిష్యత్ తరాలకు ప్రమాదమన్నారు. వెంటనే కంపెనీ అనుమతులు రద్దు చేసి ఇక్కడ నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు పోయినా సరే వెనక్కి తగ్గేదిలేదని వందలాదిమంది రైతులు హెచ్చరించారు. ఈ దీక్షకు గద్వాల సీనియర్ సిటిజన్ ఫోరమ్ మోహన్ రావు, రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చన్న గౌడ్, జనంసాక్షి ఎడిటర్ రహమాన్, ఉత్తనూరు వెంకన్న, తెలంగాణ రైతు పోరాట సమితి వినోద్ కుమార్, బహుజన రాజ్య సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టెం కిష్టన్న, ప్రజ సంఘాల నాయకులు, సుధాకర్ గౌడ్ రిలే నిరాహార దీక్షకి మద్దతు తెలుపారు.

## అకొంకాంగువ పర్వతాన్ని అధిరోహించిన తులసి పాల్పునూరి రెడ్డి

**దక్షిణ ఆఫ్రికాలోని అత్యంత ఎత్తైన శిఖరం అంకుంగ గువా పర్వతం ఎక్కిన బోరంపేట వాసి**

**కూకట్ పల్లి జనవరి 26(జనంసాక్షి):** తెలంగాణ హైదరాబాద్ బోరంపేట్ కు చెందిన యువకుడు పలుపు నూరి తులసి రెడ్డి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని దక్షిణాఫ్రికాలోని అత్యంత ఎత్తైన పర్వతం అకోంకాగువా 6961 మీటర్ల అదిరోహించి జాతీయ జెండాను ఎగుర వేశాడు. ప్రపంచంలో కఠిన పర్వత శిఖరాలలో ఈ శిఖరం ఒకటిగా ఇప్పటికే పేరుగాంచింది.. మానసిక స్థిరత్వం , పట్టుదలతో తులసి రెడ్డి పర్వతారోహన ఈ నెల 22న మధ్యాహ్నం 2 గంటలకు పూర్తి చేసాడు.. ఈయన గతంలో ఆఫ్రికా అత్యంత ఎత్తైన పర్వతలను కిల్లి మంజారో(5895) యూరప్‌లో అత్యంత ఎత్తైన ఎల్బస్ పర్వతం(5642) శిఖరాలను కూడా అధిరోహించాడు. ఈ ఏడాదిలో ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహించి లక్ష్యాన్ని చేరుకుంటానంటున్నాడు.



## నస్పూర్‌లో క్షుద్రపూజల కలకలం

- మాయమాటలు చెప్పి యువకుడికి రెండు లక్షల టోకరా

**నస్పూర్, జనవరి 26, (జనంసాక్షి):** నస్పూర్ లో క్షుద్ర పూజల ఉదాంతం పట్టణ వాసులను ఒక్కసారి ఉలిక్కిపడేలా చేసింది.క్షుద్ర పూజలు చేసి సులభంగా డబ్బు సంపాదించవచ్చని మాయమాటలు చెప్పి యువకుడికి 2 లక్షల రూపాయల టోకరా వేసిన ఉదాంతం నస్పూర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కలకలం రేపింది.క్షుద్ర పూజలు చేస్తున్న వారిపై అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు దీంతో రంగంలోకి దిగిన పోలీసులు క్షుద్ర పూజలు చేసిన ముఠాను అరెస్టు చేశారు. నస్పూర్ ఎస్సై సుగుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాలకు చెందిన రంజిత్,బాలకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు మాదంశెట్టి ప్రభంజన్ అనే యువకుడికి క్షుద్ర పూజలు చేస్తే తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని చెప్పారు. మహారాష్ట్రకు చెందిన పూజారి శివ చరణ్ జాదవ్ తన మంత్ర శక్తుల తో కోట్ల రూపాయల వర్షం కురిపిస్తాడని అందుకు అతనికి రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో ప్రభంజన్ శనివారం రాత్రి నస్పూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఐత సత్యనారాయణ ఇంటికి రెండు లక్షల నగదును తీసుకొని వెళ్ళాడు.సీతారాంపల్లికి చెందిన దెబ్బటి కిషన్,దంతెల ప్రభాకర్,జగిత్యాల వాసి అయిన ప్రశాంతి,పూజారి శివ చరణ్ సత్యనారాయణ ఇంటికి వచ్చారు.అర్ధరాత్రి రెండు గంటలకు క్షుద్ర పూజలు చేస్తుండగా ప్రభంజన్ కు అనుమానం వచ్చి డబ్బులు తీసుకొని బయటకు వెళ్తుండగా వారందరూ కలిసి ప్రభంజన్ ను చంపేస్తామని బెదిరించడంతో నగదును అక్కడే వదిలేసి వారి నుండి తప్పించుకొని స్టేషన్ కు వచ్చాడని తెలిపారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని,ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.



## జనహితమే లక్ష్యంగా 'జనంసాక్షి' రచనలు

- 'జనం సాక్షి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి, జనవరి 26 (జనంసాక్షి) ప్రజా సంక్షేమమే పరమావధిగా, దినదినాభివృద్ధి సాధిస్తూ, పద్నాలుగేళ్లుగా పాఠకుల మన్ననలు పొందిన 'జనంసాక్షి' దినపత్రిక 2025 నూతన గోడపత్రిక (క్యాలెండర్) ను ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత పద్నాలుగేళ్లుగా జనహితమే లక్ష్యంగా, కల్పితాలు, మూఢత్వాలకు వ్యతిరేకంగా 'జనంసాక్షి' రచనలు కొనసాగుతున్నాయని అభినందించారు. ఈ పత్రిక రచనలు పాఠకులకు మరింత చేరువకావాలని వారు ఆకాంక్షించారు. స్వరాష్ట్ర సాధన కోసం అక్షర సమరాన్ని సాగించిన జనంసాక్షి తెలుగు దినపత్రిక తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల రాజకీయాలకు అతీతంగా అప్పటి గత ప్రభుత్వ మైన నేటి ప్రజల ప్రభుత్వాన్ని అయినా ప్రశ్నిస్తున్న ఏకైక పత్రిక 'జనంసాక్షి' అని అన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టులకు అన్నివిధాల ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో చిట్యాల ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల, కమ్మగాని పుష్పలీల, బొమ్మగాని మానస, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, చిలువేరి కృష్ణమూర్తి, వర్రే వెంకన్న, వీరమనేని యాకాంతా రావు, కమ్మగాని నాగయ్య, మారం శ్రీనివాస్, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, కత్తుల బిక్షపతి, గాదపాక భాస్కర్, మొలుగూరి యాకయ్య, మాచర్ల పుల్లయ్య, వీరమనేని నరసింహారావు, ఎండి సలీం, సింగారపు దీపక్, ఎడవెల్లి సోము, తదితరులు పాల్గొన్నారు,

## కిడ్నీ రాకెట్‌లో కీలక వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** కిడ్నీ రాకెట్ కేసులో కీలక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నయ్‌లో డాక్టర్ రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కిడ్నీ రాకెట్‌లో కీలకంగా వ్యవహరించాడని రాజశేఖర్‌పై అభియోగం ఉంది. కిడ్నీ రాకెట్‌పై సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. రాజశేఖర్‌ను పోలీసులు హైదరాబాద్‌కు తరలించారు. అలకనందా ఆస్పత్రి యజమాని సుమన్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అలకనంద రాకెట్ కేసు విచారణను ప్రభుత్వం వేగవంతం చేసింది. తాజాగా యజమాని సుమన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉజ్బకిస్తాన్ ఎంబీబీఎస్ సర్టిఫికెట్‌తో సుమన్ క్లినిక్ అనుమతి పొందినట్టు పోలీసులు గుర్తించారు. అయితే ఆస్పత్రిలో నెఫ్రాలజీ ట్రీట్‌మెంట్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడం గమనార్హం. ఎంబీబీఎస్ సర్టిఫికెట్‌తో తొమ్మిది బెడ్‌కు క్లీనిక్‌కు అధికారులు అనుమతిచ్చారు. కానీ అక్కడ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సుమన్ నిర్వహిస్తున్నాడు. దీంతో డీఎంహెచ్‌వో ఆస్పత్రిని సీజ్ చేశారు. ఇప్పటి వరకు ఈ కేసులో 8 మంది బ్రోకర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డాక్టర్ పవన్, మధ్యవర్తి ప్రదీప్‌ను అరెస్ట్ చేశారు. అలాగే తమిళనాడుకు చెందిన నస్రీంభాను, ఫిర్దోస్‌లను కిడ్నీ డోనర్లుగా గుర్తించారు. బెంగళూరుకు చెందిన రాజశేఖర్, బట్టు ప్రభకు కిడ్నీలు అమర్చిన వైద్యులు. ఈ క్రమంలో ఒక్కో ఆపరేషన్ 55 లక్షలు వసూలు చేశారు ఆస్పత్రి సిబ్బంది. మరోవైపు, కిడ్నీ రాకెట్ కేసును తెలంగాణ ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. కేసు పూర్వాపరాలను సమీక్షించిన మంత్రి.. తమిళనాడు, కేరళ, కర్నాటక ప్రభుత్వాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370